ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 77 పేజీలు :12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు ఆదివారం 23 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 77 PAGES :12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE SUN 23 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# సత్యసాయి సేవలు చిరస్మరణీయం

## రాష్ట్రపతి ముర్ము, సీఎం చంద్రబాబు

- పుట్టపర్తిలో సత్యసాయి శత జయంతి వేడుకలు
- ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- మానవ సేవే మాధవ సేవ అని బాబా చాటారన్న ముర్ము
- బాబా బోధనలు ప్రపంచ శాంతికి దోహదపడతాయన్న సీఎం చంద్రబాబు
- మానవ సేవలో సత్యసాయి ట్రస్ట్ ఆదర్శనీయమన్న నేతలు
- ట్రైబల్ ఉమెన్ హెల్త్ కేర్ కార్యక్రమం ప్రారంభం



పెన్ పవర్ డెస్క్:శ్రీ సత్యసాయి బాబా నిరంతరం బోధించిన సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ వంటి మార్గాలు అనుసరణీయ మని, లోక కల్యాణం కోసమే ఆయన పాటుపడ్డారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. పుట్టపర్తిలో జరుగుతున్న సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుతో కలిసి ఆమె సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. అంతకుముందు విమానాశ్రయంలో రాష్ట్రపతికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, ఇతర అధికారులు ఘన స్వాగతం పలికారు.

**లోక కళ్యాణమే సత్యసాయి లక్ష్యం: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

ఈ వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ.. "సత్యసాయి జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం నా భాగ్యం. 'మానవ సేవే మాధవ సేవ' అని నమ్మిన మహానుభావుల్లో ఆయన అగ్రగణ్యులు. సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ జాతి నిర్మాణం కోసం విశేష కృషి చేస్తోంది. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశం కోసం పనిచేయాలి" అని పిలుపునిచ్చారు. 1969 నుంచే మహిళా సంక్షేమానికి బాబా ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు.

**బాబా బోధనలు ప్రపంచ శాంతికి మార్గం: సీఎం చంద్రబాబు**

సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "'లవ్ ఆల్.. సర్వ్ ఆల్' అనేదే బాబా సిద్ధాంతమని, ఆయన ప్రవచించిన పంచ సూత్రాలు పాటిస్తే ప్రపంచం


వివరాలు 2లో..



సత్యసాయి సిద్ధాంతానికి టెక్నాలజీ జోడింపు...

## 2047 నాటికి భారత్ నంబర్ వన్

- సాయి సిద్ధాంతాలకు ఆధునిక సాంకేతికతను జోడించి ముందుకు సాగుతామన్న సీఎం
- భవిష్యత్ టెక్నాలజీలన్నింటినీ ఆంధ్రప్రదేశ్‌కు తీసుకొస్తామని వెల్లడి
- సాయి స్ఫూర్తితో సంపన్న, ఆరోగ్యవంతమైన సమాజం నిర్మిద్దామని పిలుపు



పెన్ పవర్ డెస్క్:2047 నాటికి భారత్‌ను ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలపడమే లక్ష్యమని, శ్రీ సత్యసాయి అందించిన మానవతా విలువలకు ఆధునిక సాంకేతికతను జోడించి ఈ లక్ష్యాన్ని సాధిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పట్టభద్రులైన విద్యార్థులకు

వివరాలు 2లో..

## అలా చేస్తే నిధులివ్వను

మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వ్యాఖ్యలు వివాదాస్పదం



- బారామతిలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అజిత్ పవార్
- తమ పార్టీ అభ్యర్థులను తిరస్కరిస్తే నిధులు కేటాయింపులో అలాగే ఉంటానని వ్యాఖ్య
- అజిత్ పవార్ ఓటర్లు బెదిరిస్తున్నారన్న విపక్షాలు

పెన్ పవర్ డెస్క్:ఎన్సీపీ అభ్యర్థులను గెలిపిస్తేనే అభివృద్ధికి నిధుల కొరత లేకుండా చూస్తానని మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాం

వివరాలు 2లో..

## బెంగళూరులో ప్రైవేటు ఫంక్షన్‌లో పక్కపక్కనే జగన్, కేటీఆర్



- పక్కపక్కనే కూర్చుని ముచ్చటించుకున్న జగన్, కేటీఆర్
- ఇద్దరు కలిసి ఫంక్షన్ హాలులోకి వస్తున్న వీడియోలు వైరల్
- కేటీఆర్ చెబుతుంటే వింటూ కూర్చున్న జగన్

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒకే వేదికపై కలుసుకున్నారు. ఈరోజు సాయంత్రం బెంగళూరులోని ఓ ప్రైవేటు కార్యక్రమంలో వీరిద్దరు పాల్గొన్నారు. పక్కపక్కనే కూర్చుని కాసేపు ముచ్చటించారు. కేటీఆర్

వివరాలు 2లో..

వైద్యుల నిర్లక్ష్యంపై సీఎం సీరియస్..

## కఠిన చర్యలకు ఆదేశం




- కాకినాడ, రాజమండ్రి ఆసుపత్రుల్లో వైద్య నిర్లక్ష్యంపై సీఎం ఆగ్రహం
- కాకినాడలో ఇంజెక్షన్ వికటించి 8 నెలల గర్భిణి మృతి
- రాజమండ్రిలో రోగికి గడువు ముగిసిన మందుల పంపిణీ
- బాధ్యులైన వైద్యులు, సిబ్బందిపై చర్యలకు చంద్రబాబు ఆదేశం
- ఇలాంటి ఘటనలు పునరావృతం కావొద్దని అధికారులకు హెచ్చరిక

వివరాలు 2లో..

## రైతులకు అన్యాయం జరగనివ్వం.. సీఆర్డీఏ మీటింగ్ లో మంత్రి నారాయణ

- సీఆర్డీఏ కార్యాలయంలో ఈరోజు సమావేశమైన త్రిసభ్య కమిటీ
- రైతు జేఏసీ ప్రతినిధులు కూడా హాజరు
- రైతులు లేవనెత్తిన అంశాలపై చర్చ



పెన్ పవర్ డెస్క్:ప్రభుత్వంపై విశ్వాసంతో రాజధాని ని ర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగ నివ్వబోమని ఏపీ పురపాలక శాఖ మం త్రి నారాయణ స్పష్టం చేశారు. ఈమే రకు ఈ రోజు ఉదయం జరిగిన

వివరాలు 2లో..

## ఎలారిక్కిం సౌగ్యమా?

### తమిళంలో పలకరించిన నారా భువనేశ్వరి


- కుప్పం నియోజకవర్గంలో నారా భువనేశ్వరి పర్యటన
- ఆధార్ కార్డు లేకపోవడంతో ఆర్టీసీ బస్సులో టికెట్ కొనుగోలు
- చంద్రబాబు తరపున తాను ప్రజల వద్దకు వచ్చానన్న భువనేశ్వరి
- తమిళ ప్రసంగం, కోలాటంతో స్థానికులను ఆకట్టుకున్న వైనం

వివరాలు 2లో..



జీ20 వేదికగా ప్రధాని మోదీ 4 కీలక ప్రతిపాదనలు..

## ప్రపంచ అభివృద్ధికి కొత్త దారి!




- జీ20 సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగం
- సాంప్రదాయ విజ్ఞానం కోసం 'గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపాజిటరీ' ఏర్పాటుకు సూచన
- ఆఫ్రికాలో 10 లక్షల మంది శిక్షకుల తయారీకి ప్రత్యేక కార్యక్రమం
- డ్రగ్స్-టెర్రర్ నెట్‌వర్క్‌పై ఉమ్మడి పోరుకు ప్రపంచ దేశాలకు పిలుపు
- ఆరోగ్య అత్యవసర సేవల కోసం గ్లోబల్ రెస్పాన్స్ టీమ్ ఏర్పాటుకు ప్రతిపాదన

పెన్ పవర్ డెస్క్:దక్షిణాఫ్రికాలోని జొహాన్నెస్‌బర్గ్‌లో శనివారం ప్రారంభమైన జీ20 దేశాధినేతల శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచానికి సరికొత్త మార్గాన్ని నిర్దేశించారు. ప్రారంభ సెషన్‌లో ప్రసంగించిన ఆయన.. ప్రపంచ

వివరాలు 2లో..

## గుర్తు లేదు, మర్చిపోయా..

విచారణలో ఐబొమ్మ రవి పొంతన లేని సమాధానాలు

- ఐ-బొమ్మ రవి మూడో రోజు విచారణ... దేశ, విదేశాల్లోని సంబంధాలపై ఆరా
- రవిని ఐదు రోజుల పోలీసుల కస్టడీకి ఇచ్చిన నాంపల్లి కోర్టు
- మూడో రోజు ముగిసిన ఐ-బొమ్మ రవి విచారణ
- విదేశాల్లోని లింకులు, ఆస్తులపై ప్రశ్నించిన అధికారులు



పెన్ పవర్ డెస్క్:మూడో రోజు ఐ బొమ్మ రవి కస్టడీ విచారణ ము గిసింది. విచారణలో పోలీసులకు రవి ఏమాత్రం సహకరించడం లేదు. అధికారులు ఏది అడిగినా విచారణకు ఏమాత్రం సహకరించడం లేదు. పొంతన లేని సమాధానాలు చెబుతున్నాడని పోలీసులు చెబుతున్నారు. యూజర్ ఐడీ, పాస్ వర్డ్ లు అడిగితే గుర్తు లేదు, మరిచిపోయా అని సమాధానం ఇస్తున్నాడు రవి. ఎథికల్ హ్యాకర్ల సహాయంతో హార్డ్ డిస్క్ లు, పెన్ డ్రైవ్ లు ఓపెన్ చేయిస్తున్నారు పోలీసులు. ఫ్రాన్స్, నెదర్లాండ్స్ లో మెయిన్ సర్వర్లు

వివరాలు 2లో..

## మా కుటుంబానికి చెందిన ఈ సినిమా హాల్ అప్పట్లో పెద్ద పొలిటికల్ సెంటర్



పెన్ పవర్ డెస్క్:టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తన పాత జ్ఞాపకాలను నెమరేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. నెల్లూరులోని తమ కుటుంబానికి చెందిన శ్రీనివాసమహల్ సినిమా హాల్ స్థలాన్ని సందర్శించినప్పుడు

వివరాలు 2లో..

## సొంత పార్టీలోని 'కామ పిశాచుల'ను కంట్రోల్ చేయడంలో స్టాలిన్ విఫలమయ్యారు

- డీఎంకే పాలనలో మహిళలపై దాడులు పెరిగాయన్న పళనిస్వామి
- విల్లుపురం డీఎంకే నేత లైంగిక వేధింపుల ఘటనపై తీవ్ర ఆగ్రహం
- సొంత పార్టీ నేతలనే అదుపు చేయలేని స్టాలిన్ రాష్ట్రాన్ని ఏం కాపాడతారని ప్రశ్న
- నిందితులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

పెన్ పవర్ డెస్క్:తమిళనాడులో అధికార డీఎంకే ప్రభుత్వంపై అన్నాడీ ఎంకే ప్రధాన కార్యదర్శి, ప్రతిపక్ష నేత ఎడప్పాడి కె. పళనిస్వామి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సొంత పార్టీలోని 'కామ పిశాచుల'ను అదుపు చేయడంలో ముఖ్యమంత్రి

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# కేశినేని పై స్థాయిలో నేతలకు టచ్ లోకి వెళ్లినట్లుందిగా?

విజయవాడ మాజీ పార్లమెంటు సభ్యుడు కేశినేని నాని తిరిగి రాజకీయంగా యాక్టివ్ కావాలని భావిస్తున్నట్లుంది. తన సోదరుడు కేశినేని శివనాథ్ పై ఇటీవల కాలంలో సొంత పార్టీ నేతల నుంచి వస్తున్న విమర్శలతో ఆయన మరొకసారి రాజకీయంగా తానేంటో చూపాలనుకుంటున్నారు. సాధారణ ఎన్నికలకు ఇంకా మూడేళ్లు సమయం ఉంది. అయితే కేశినేని నాని గత ఎన్నికలకు ముందు వైసీపీలో చేరినప్పటికీ, ఆయన ఇప్పుడు మనసు మార్చుకుని బీజేపీ లో చేరాలని నిర్ణయించుకున్నారని తెలిసింది. పదేళ్ల పాటు పార్లమెంటు సభ్యుడిగా ఉన్న కేశినేనినాని ఢిల్లీలో తనకున్న పరిచయాలతో త్వరలోనే బీజేపీ తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం.

**వరసగా రెండు సార్లు గెలిచి...**

విజయవాడ పార్లమెంటుకు 2024, 2019 ఎన్నికల్లో గెలిచిన కేశినేని నాని ఏనాడూ పెద్దగా విమర్శలు ఎదుర్కొనలేదు. ఇప్పుడు తన సోదరుడితో పోల్చుకుంటే కేశినేనినాని బెటర్ అన్న పేరును బెజవాడ ప్రాంతంలో తెచ్చుకున్నారు. దీంతో కేశినేని నాని మరోసారి విజయవాడ నుంచి పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారని పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. ఇటీవల బీజేపీ కేంద్ర నాయకత్వంలోకి టచ్ లోకి వెళ్లిన కేశినేని నాని హస్తిన కు వెళ్లి పార్టీ కండువా కప్పుకోవాలని సిద్ధమవుతున్నారని తెలిసింది. అన్నీ అనుకూలిస్తే వచ్చేఏడాది ఆరంభంలోనే ఆయన కమలం తీర్థం పుచ్చుకునే అవకాశాలున్నాయని చెబుతన్నారు. ఈ మేరకు ఆయన సన్నిహితులకు కూడా ఈ సమాచారం చెప్పినట్లు తెలిసింది.

**త్వరలో నియోజకవర్గాల పర్యటనలు...**

విజయవాడ అంటే ప్రేమ అని పిచ్చి అని కేశినేని నాని గతంలో ఒక సందర్భంలో తెలిపారు. విజయవాడ అంటే ప్రేమతోనే తాను రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ సేవ చేయడానికి ముందుంటానని తెలిపారు. అయితే సేవ చేయాలంటే రాజకీయాలు అవసరమని గుర్తించిన కేశినేని నాని త్వరలోనే బీజేపీ జెండా పట్టుకుని తిరిగే అవకాశాలున్నాయంటున్నారు. కేశినేని నాని రాజకీయంగా రీ ఎంట్రీ ఇవ్వాలంటూ ఆయన సన్నిహితులు కూడా వత్తిడి తెస్తున్నారు. అంతకు ముందుగానే కేశినేని నాని విజయవాడ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించి తన అనుచరులును, అభిమానులను కలుసుకుని సమావేశాలను ఏర్పాటు చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు వినికిడి. మొత్తం మీద కేశినేని తిరిగి యాక్టివ్ అవుతానని చెబుతుండటంతో కేశినేని అనుచరుల్లో పొలిటికల్ కిక్కు వచ్చిందట.

## అలా చేస్తే నిధులివ్వను

- మొదటి పేజి తరువాయి

శమ య్యాయి. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బారామతిలో నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడు తూ, ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను తిరస్కరిస్తే నిధుల కేటాయింపు విషయంలో తానూ అదే విధంగా వ్యవహరిస్తానని వ్యాఖ్యానించారు. స్థానికంగా ఎన్సీపీకి చెందిన 18 మంది అభ్యర్థులను గెలిపిస్తేనే ఆ ప్రాంత అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని ఆయన అన్నారు. హామీలను నెరవేర్చే విషయంలో తాను కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. "మీ వద్ద ఓట్లు ఉన్నాయి, నా వద్ద నిధులు ఉన్నాయి. మీరు తిరస్కరిస్తే నేను కూడా తిరస్కరిస్తాను" అని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర ఆర్థిక మంత్రిగా తన వద్ద నిధులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అజిత్ పవార్ వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు తీవ్రంగా స్పందించాయి. ఆయన ఓటర్లను బెదిరింపులకు గురిచేస్తున్నారని విమర్శించాయి. అజిత్ పవార్ తన సొంత నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు మాట్లాడుతున్నారని, ప్రజలు కట్టిన పన్నుల ద్వారానే నిధులు విడుదల అవుతాయని శివసేన (యూబీటీ) నేత అంబాదాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సొంత పార్టీలోని 'కామ పిశాచుల'ను కంట్రోల్ చేయడంలో స్టాలిన్ విఫలమయ్యారు

- మొదటి పేజి తరువాయి

ఎంకే స్టాలిన్ పూర్తిగా విఫలమయ్యారని ఆయన శనివారం ఒక ప్రకటనలో తీవ్ర ఆరోపణలు చేశారు. విల్లుపురానికి చెందిన డీఎంకే యూనియన్ కార్యదర్శి ఒకరు గత ఆరు నెలలుగా ఓ మహిళను లైంగికంగా వేధిస్తున్నారనే వార్తలు తనను దిగ్భ్రాంతికి గురిచేశాయని ఆయన పేర్కొన్నారు. బాధితురాలి ఫిర్యాదు ప్రకారం, నిందితుడు తన పార్టీ పలుకుబడిని అడ్డం పెట్టుకుని, "నన్ను పోలీసులేమీ చేయలేరు, ఇక్కడ నేనే పెద్ద మనిషిని" అని బెదిరిస్తూ వేధింపులకు పాల్పడినట్లు పళనిస్వామి తెలిపారు. ఈ ఒక్క ఘటనే డీఎంకే పాలనలో నెలకొన్న భయానక వాతావరణానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. అధికార పార్టీలో పలుకుబడి ఉన్న వ్యక్తుల చేతిలో మహిళలు నిరంతరం వేధింపులకు, దాడులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం స్టాలిన్‌ను పళనిస్వామి సూటిగా ప్రశ్నించారు. "డీఎంకే పాలనలో మహిళలు పడుతున్న బాధలపై ముఖ్యమంత్రి సమాధానం ఏమిటి? మహిళలకు రక్షణ కల్పించాల్సింది పోయి, ఇప్పుడు డీఎంకే నేతల నుంచే వారికి రక్షణ కల్పించాల్సిన దుస్థితి ఏర్పడిందా?" అని నిలదీశారు. తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్న పార్టీ నేతలపై చర్యలు తీసుకోవడంలో ముఖ్యమంత్రి పదేపదే విఫలమవుతున్నారని ఆయన ఆరోపించారు. "గతంలో ఓ మంత్రి సన్నిహితుడు అసభ్యకరమైన చర్యలకు పాల్పడిన ఘటన నుంచి, తాజాగా ఓ యూనియన్ కార్యదర్శిపై వచ్చిన క్రూరమైన ఆరోపణల వరకు.. సొంత పార్టీలోని లైంగిక నేరగాళ్లను నియంత్రించలేని నాయకుడిగా స్టాలిన్ నిరూపించుకున్నారు" అని పళనిస్వామి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణపై ప్రభుత్వం చేస్తున్న వాదనల విశ్వసనీయతను ఆయన ప్రశ్నించారు. "సొంత పార్టీ కార్యకర్తలనే క్రమశిక్షణలో పెట్టలేని ముఖ్యమంత్రి, మొత్తం తమిళనాడు ప్రజలను ఎలా కాపాడగలరు?" అని ఆయన ప్రశ్నించారు. విల్లుపురం ఘటన అత్యంత హేయమైనదని, తీవ్ర ఆందోళన కలిగించే విషయమని పేర్కొన్నారు. రాజకీయ జోక్యం లేకుండా నిందితుడిపై తక్షణమే కఠినమైన చట్టపరమైన చర్యలు ప్రారంభించాలని స్టాలిన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అధికారంలో ఉన్నవారు తమ మద్దతుదారులు చేసే నేరాల పట్ల ఉదాసీనంగా ఉన్నంత కాలం తమిళనాడులో మహిళల భద్రత సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలోని మహిళల భద్రత, గౌరవం కోసం తమ పార్టీ ప్రభుత్వంపై ఒత్తిడి కొనసాగిస్తుందని పళనిస్వామి పునరుద్ఘాటించారు.

## జీ20 వేదికగా ప్రధాని మోదీ 4 కీలక ప్రతిపాదనలు..

# ప్రపంచ అభివృద్ధికి కొత్త దారి!

- మొదటి పేజి తరువాయి

అభివృద్ధి ప్రమాణాలను పునఃపరిశీలిం చాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. సమ్మిళిత, సుస్థిర వృద్ధి లక్ష్యంగా పలు కీలకమైన, వినూత్నమైన నాలుగు కార్యక్రమాలను ప్రతిపాదించారు. ఆఫ్రికా ఖండం తొలిసారిగా జీ20 సదస్సుకు ఆతిథ్యం ఇస్తున్న తరుణంలో, అభివృద్ధికి కొత్త నిర్వచనం ఇవ్వడానికి ఇదే సరైన సమయమని ఆయన అభిప్రాయపడ్డారు. 'సమ్మిళిత, సుస్థిర ఆర్థిక వృద్ధి' అనే అంశంపై జరిగిన ఈ సెషన్‌లో మోదీ మాట్లాడుతూ, భారతదేశపు ప్రాచీన నాగరికతా విలువలు, ముఖ్యంగా ఏకాత్మ మానవతావాదం (%×త్వస్త్రత్ఘుశ్రీ ఎబఝఅఱంఎ%) ప్రపంచానికి ఒక మార్గాన్ని చూపగలవని అన్నారు. అనంతరం తన ప్రసంగంలోని ముఖ్యాంశాలను 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు.

**నాలుగు ప్రతిపాదనలు ఇవే...!**

ప్రపంచ అభివృద్ధికి సంబంధించి నాలుగు వినూత్నమైన ప్రతిపాదనలను ఆయన ప్రపంచ దేశాల ముందు ఉంచారు. ప్రపంచ అభివృద్ధి పారామీటర్లను పునఃసమీక్షించి, సమ్మిళిత, సుస్థిర వృద్ధిపై దృష్టి పెట్టాల్సిన సమయం ఇదేనని మోదీ పిలుపునిచ్చారు. మొదటి ప్రతిపాదనగా, జీ20 ఆధ్వర్యంలో 'గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపాజిటరీ'ని ఏర్పాటు చేయాలని మోదీ సూచించారు. పర్యావరణ అనుకూల, సాంస్కృతిక జీవన విధానాలను పరిరక్షించే సాంప్రదాయ విజ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందించేందుకు ఇది ఉపయోగపడుతుందని వివరించారు. దీనికి భారతీయ విజ్ఞాన వ్యవస్థ ప్రాతిపదికగా నిలుస్తుందని తెలిపారు. రెండో కీలక ప్రతిపాదనగా, ఆఫ్రికా అభివృద్ధికి 'జీ20-ఆఫ్రికా స్కిల్స్ మల్టిప్లయర్ ఇనిషియేటివ్'ను ప్రధాని ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా రాబోయే దశాబ్దంలో ఆఫ్రికాలో 10 లక్షల మంది సర్టిఫైడ్ శిక్షకులను తయారు చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రపంచ పురోగతికి ఆఫ్రికా అభివృద్ధి చాలా కీలకమని ఆయన స్పష్టం చేశారు.

అలాగే, డ్రగ్స్-టెర్రర్ సంబంధాలను ఎదుర్కోవడంపై మరో ముఖ్యమైన ప్రతిపాదన చేశారు. ఫెంటానిల్ వంటి ప్రమాదకరమైన సింథటిక్ డ్రగ్స్ వ్యాప్తిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ అక్రమ రవాణాను అడ్డుకోవడానికి, ఉగ్రవాదానికి నిధులు అందకుండా చేయడానికి జీ20 దేశాలన్నీ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. చివరగా, 'జీ20 గ్లోబల్ హెల్త్‌కేర్ రెస్పాన్స్ టీమ్'ను ఏర్పాటు చేయాలని మోదీ సూచించారు. ఆరోగ్య అత్యవసర పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో వేగంగా స్పందించేందుకు జీ20 దేశాల వైద్య నిపుణులతో ఈ బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆయన అభిప్రాయపడ్డారు.

# ఎలారిక్కిం సౌగ్యమా?:

## తమిళంలో పలకరించిన నారా భువనేశ్వరి

ఏపీ సీఎం చంద్రబాబు భార్య, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి కుప్పం నియోజకవర్గంలో పర్యటించారు. శాంతిపురం, రామకుప్పం మండలాల్లో జరిగిన పలు కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. ఈ పర్యటనలో కొన్ని ఆసక్తికర సంఘటనలు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా, ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఆమె, ఆధార్ కార్డు అందుబాటులో లేకపోవడంతో డబ్బులు చెల్లించి టికెట్ తీసుకోవడం అందరి దృష్టిని ఆకర్షించింది. వివరాల్లోకి వెళితే, శాంతిపురం మండలం కడపల్లె నుంచి తుమ్మిశి చెరువు వరకు భువనేశ్వరి మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా 'స్త్రీ శక్తి' పథకం అమలు గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. ఉచిత ప్రయాణానికి ఆధార్ కార్డు తప్పనిసరి కావడంతో, మహిళా కండక్టర్ ఆమెను ఆధార్ కార్డు చూపించమని కోరారు. తన వద్ద కార్డు లేదని, ఫోన్‌లో ఉన్నప్పటికీ దానిని ఇంటి వద్దే మర్చిపోయానని భువనేశ్వరి తెలిపారు. దీంతో కండక్టర్ నిబంధనల ప్రకారం టికెట్ తీసుకోవాలని సూచించగా, ఆమె వెంటనే అంగీకరించి డబ్బులు చెల్లించి టికెట్ కొనుగోలు చేశారు. అనంతరం నడింపల్లెలో జరిగిన సభలో భువనేశ్వరి మాట్లాడుతూ, తాను కుప్పం ఎందుకు వస్తున్నానో వివరించారు.

రాష్ట్ర అభివృద్ధి

పనులతో చంద్రబాబు తీరిక లేకుండా ఉన్నారని, అందుకే ఆయన బదులుగా ప్రతి మూడు నెలలకు ఒకసారి తాను వచ్చి ప్రజల సమస్యలు తెలుసుకుంటానని చెప్పారు. తన ప్రసంగాన్ని తమిళంలో "ఎల్లారక్కుం సౌగ్యమా?" (అందరూ బాగున్నారా?) అంటూ ప్రారంభించి స్థానికులను ఆకట్టుకున్నారు. అంతకుముందు మహిళలతో కలిసి కోలాటం ఆడి వారిలో ఉత్సాహం నింపారు. ఈ పర్యటనలో భాగంగా తుమ్మిశి, విజలాపురం చెరువుల వద్ద జలహారతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కెనమాకులపల్లెలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించి, పర్యావరణ పరిరక్షణ బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని పిలుపునిచ్చారు.

## వైద్యుల నిర్లక్ష్యంపై సీఎం సీరియస్.. కఠిన చర్యలకు ఆదేశం

ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా చోటుచేసుకున్న రెండు వేర్వేరు సంఘటనలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాకినాడ, రాజమండ్రి ఆసుపత్రుల్లో జరిగిన ఈ ఘటనలపై ఆయన స్పందిస్తూ.. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. వివరాల్లోకి వెళితే, కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)లో తాళ్లరేవు మండలం గడిమొగ గ్రామానికి చెందిన 8 నెలల గర్భిణి మల్లేశ్వరి చికిత్స పొందుతూ మరణించారు. ఆమెకు పాంటాప్రోజోల్ ఇంజెక్షన్ పడదని, హైపర్‌టెన్షన్, డయాబెటిస్ ఉన్నాయని కేస్ షీట్‌లో స్పష్టంగా ఉన్నప్పటికీ, పీజీ వైద్య విద్యార్థిని నవంబర్ 20న అదే ఇంజెక్షన్ ఇచ్చారు. దీంతో అస్వస్థతకు గురైన ఆమెకు ఫిట్స్ వచ్చి, గుండెపోటుతో అదే రోజు రాత్రి ప్రాణాలు కోల్పోయినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. అసిస్టెంట్ ప్రొఫెసర్ పర్యవేక్షణ లోపం కూడా ఈ ఘటనకు కారణంగా తేలింది. అలాగే, రాజమండ్రి ప్రభుత్వాసుపత్రిలోనూ ఇలాంటి నిర్లక్ష్యమే వెలుగుచూసింది. అక్టోబర్ 2025తో గడువు ముగిసిన మందులను నవంబర్ 8న 55 ఏళ్ల రోగికి అక్కడి సిబ్బంది అందజేశారు. వాటిని వాడిన తర్వాత ఆ రోగి ఆరోగ్యం మరింత క్షీణించింది. ఈ రెండు ఘటనలపై తీవ్రంగా స్పందించిన ముఖ్యమంత్రి, సంబంధిత వైద్య సిబ్బందిపై పూర్తిస్థాయి విచారణ జరిపి కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కాకినాడలో మృతి చెందిన గర్భిణీ కుటుంబానికి తక్షణమే సాయం అందించాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని ఆయన స్పష్టం చేశారు.

## సత్యసాయి సిద్ధాంతానికి టెక్నాలజీ జోడింపు...

# 2047 నాటికి భారత్ నంబర్ వన్

- మొదటి పేజి తరువాయి

హృదయపూర్వక అభినందనలు తెలిపారు. విలువల ఆధారిత విద్య, వ్యక్తిత్వ నిర్మాణమే కేంద్రంగా పనిచేస్తున్న సత్యసాయి విద్యాసంస్థ స్నాతకోత్సవంలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని చంద్రబాబు అన్నారు. "భగవాన్ బాబా అందించిన విశిష్ట విద్యా విధానానికి ఇక్కడి విద్యార్థులే ప్రతిరూపాలు. క్రమశిక్షణ, ప్రేమ, సేవ అనేవే విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ భాషలని బాబా చెప్పారు. ఆయన మన కోసం 'సాయి సిద్ధాంతాన్ని' ఇచ్చి వెళ్లారు. ఈ సిద్ధాంతాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలి" అని పిలుపునిచ్చారు. సత్యం, కరుణ, నిజాయతీ వంటి విలువలను ఆచరిస్తూ సమాజ సేవ చేయాలని పట్టభద్రులకు సూచించారు. భారతదేశం సాధిస్తున్న ప్రగతిని వివరిస్తూ, 1991 ఆర్థిక సంస్కరణలు, 1990లలో వచ్చిన సాంకేతిక పురోగతి దేశాన్ని మార్చేశాయని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం 10వ స్థానం నుంచి 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని గుర్తుచేశారు. "2047 నాటికి ప్రపంచంలోనే నంబర్ వన్ దేశంగా అవతరిస్తాం. దీనికోసం కృత్రిమ మేధ (%ూ×%), డేటా సెంటర్లు, క్వాంటం, ఏరోస్పేస్, సెమీకండక్టర్ వంటి భవిష్యత్ రంగాలపై దృష్టి సారిస్తున్నాం" అని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలను వివరిస్తూ, "దేశంలో ఉన్న అన్ని ఫ్యూచర్ టెక్నాలజీలను ఏపీకి తీసుకొస్తున్నాం. సీఐఐ సదస్సు ద్వారా రూ. 13.25 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించాం, దీనివల్ల 16 లక్షల ఉద్యోగాలు రానున్నాయి. గూగుల్ సంస్థ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో రాష్ట్రంలో డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది" అని ప్రకటించారు. "ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త, ఒక కుటుంబం-ఒక ఏఐ టెక్నీషియన్" అనే సిద్ధాంతంతో పనిచేస్తున్నామని, దేశంలో తెలుగు వారిని నంబర్ వన్ గా నిలపాలన్నదే తన ఆకాంక్ష అని స్పష్టం చేశారు.

యువతే దేశానికి సంరక్షకులని, ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో విలువలను పాటిస్తూ ముందుకు సాగాలని చంద్రబాబు ఉద్బోధించారు. బాబా స్ఫూర్తితో ఆరోగ్యవంతమైన, సంపన్నమైన, సంతోషకరమైన సమాజాన్ని (హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ) నిర్మించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ వంటి ప్రముఖులు పాల్గొనడం సత్యసాయి బాబా గొప్పతనానికి నిదర్శనమని కొనియాడారు.

# సత్యసాయి సేవలు చిరస్మరణీయం

- మొదటి పేజి తరువాయి

శాంతితో వర్ధిల్లుతుందని అన్నారు. "సత్యసాయి బాబాతో నాకు మంచి అనుబంధం ఉంది. తాగునీటి ప్రాజెక్టుల కోసం అవసరమైతే ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టడానికైనా ఆయన సిద్ధపడ్డారు. ఆయన స్ఫూర్తితో భక్తులు పెద్ద ఎత్తున విరాళాలిచ్చి ఆ ప్రాజెక్టులను పూర్తి చేశారు" అని గుర్తుచేసుకున్నారు. సత్యసాయి ట్రస్ట్ 140 దేశాల్లో 2 వేలకు పైగా శాఖలతో, 7.50 లక్షల మంది వాలంటీర్లతో సేవలందించడం అద్భుతమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'సత్యసాయి ట్రైబల్ ఉమెన్ హెల్త్ కేర్ ప్రోగ్రాం'ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేశ్, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రైతులకు అన్యాయం జరగనివ్వం.. సీఆర్డీఏ మీటింగ్ లో మంత్రి నారాయణ

- మొదటి పేజి తరువాయి

సీఆర్డీఏ సమావేశం లో మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. రాజధాని రైతుల సమస్యల పరిష్కారంపై సీఆర్డీఏ కార్యాలయంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ ల త్రిసభ్య కమిటీ సమావేశమైంది. ఈ సమావేశంలో సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, ముఖ్య అధికారులతో పాటు రైతు జేఏసీ ప్రతినిధులు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులు లేవనెత్తిన పలు అంశాలపై చర్చ జరిగింది. వాటి పరిష్కారం కోసం కమిటీ సమాలోచనలు చేసింది. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వంపై నమ్మకంతో భూములు ఇచ్చిన రైతులకు అన్యాయం జరగదని చెప్పారు. ఏ రైతుకూ ఇబ్బంది లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. కేంద్ర మంత్రి పెమ్మసాని మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం జగన్ కారణంగా అమరావతిలో అభివృద్ధి పనులు ఎక్కడివక్కడే నిలిచిపోయాయని చెప్పారు. రాజధానిలో పెండింగ్ లో ఉన్న జరీబు భూముల సమస్యకు 30 రోజుల్లో పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ కంఠాలు, లంక భూముల సమస్యలనూ పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అసైన్డ్ భూములను అమ్ముకోకుండా జగన్ ప్రభుత్వం అడ్డుకుందన్నారు. రాజధాని ప్రాంతంలోని అసైన్డ్ భూములకు మిగతా అసైన్డ్ భూములకు వ్యత్యాసం ఉందని మంత్రి గుర్తు చేశారు. ఈ సమస్యను మూడు నెలల్లో పరిష్కరిస్తామని చెప్పారు. భూములు ఇచ్చిన రైతుల్లో 90 శాతం మందికి ప్లాట్ల కేటాయింపు పూర్తయిందని, మరో 20 రోజుల్లో డీపీఆర్ సిద్ధం చేస్తామని పేర్కొన్నారు. వచ్చే జూన్ నాటికి రాజధాని గ్రామాల్లో తాగునీరు, డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేస్తామని మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు.

### మా కుటుంబానికి చెందిన ఈ సినిమా

## హాల్ అప్పట్లో పెద్ద పొలిటికల్ సెంటర్

- మొదటి పేజి తరువాయి

ఈ సంఘటన చోటుచేసుకుంది. ఒకప్పుడు రాజకీయాలకు కేంద్రంగా ఉన్న ఆ ప్రదేశంలో అడుగుపెట్టగానే పాత రోజులు గుర్తుకొచ్చాయని ఆయన ఎక్స్ వేదికగా వివరించారు. "నెల్లూరులోని శ్రీనివాసమహల్ అంటేనే మాకు ఒక ఎమోషన్. మా కుటుంబానికి చెందిన ఈ సినిమా హాల్ అప్పట్లో పెద్ద పొలిటికల్ సెంటర్. ఎందరో రాజకీయ ప్రముఖులకు కేరాఫ్ అడ్రస్. కాలక్రమంలో మా కుటుంబం ఆ సినిమాహాలును విక్రయించగా ప్రస్తుతం జైనులు కొనుగోలు చేసి అపార్టుమెంటు నిర్మించారు. ఆ అపార్టుమెంటు ప్రాంగణంలో నిర్మించిన జైన్ మందిరం ప్రారంభోత్సవానికి పెద్దల ఆహ్వానం మేరకు నేను, మా సోదరుడు శ్రీనివాసులు రెడ్డి వెళ్లాం. అక్కడ అడుగుపెట్టగానే పాతరోజులు గుర్తుకొచ్చాయి. శ్రీనివాసమహల్ కేంద్రంగా చేసిన రాజకీయ కార్యకలాపాల జ్ఞాపకాలను నెమరేసుకున్నాం" అని ట్వీట్ చేశారు. ఈ మేరకు సోమిరెడ్డి కొన్ని ఫొటోలను కూడా పంచుకున్నారు.

## గుర్తు లేదు, మర్చిపోయా..

- మొదటి పేజి తరువాయి

ఉన్నట్లు గుర్తించారు పోలీసులు. బ్యాంక్ ఖాతాల వివరాలపైనా కూడా రవి నోర విప్పడం లేదు. రవి అకౌంట్ల చిట్టా ఇవ్వాలని పలు బ్యాంకులకు మెయిల్ చేశారు పోలీసులు. రవి ప్రతీ 20 రోజులకు ఒక దేశానికి వెళ్తున్న రవి..విదేశీ పర్యటనలు అంటే ఇష్టంతోనే వెళ్ళానని చెబుతున్నాడు. యూఎస్డీటీ ద్వారా వచ్చిన డబ్బులను ఎప్పటికప్పుడు ఖర్చు చేసేవాడని తేలింది. రవి విజిట్ చేసిన దేశాల్లో ఉన్న పైరసీ లింకుల గురించి కూపీ లాగుతున్నారు పోలీసులు..పోలీసుల విచారణలో 21 వేలకు పైగా సినిమాలు రవి పైరసీ చేసినట్లు తేలింది. మూడు దేశాల్లో సర్వర్లు ఏర్పాటు చేసి సినిమాలను పైరసీ చేసినట్లు ఒప్పుకున్నారని పోలీసులు తెలిపారు. రవి కేసును ఇప్పటికే సీసీఎస్ పోలీసులు విచారణ జరుపుతున్న సంగతి తెలిసిందే.. ఈ కేసులో ఇవాళ సీఐడీ ఎంట్రీ ఇచ్చింది. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసుల విచారణ జరుపుతున్న సీఐడీ రవి విషయంలోనూ ఆ కోణంలో దర్యాప్తు చేస్తోంది. మరో వైపు ఇదే కేసులో నవంబర్ 21న ఈడీ విచారించింది. రవి బ్యాంక్ ఖాతాల్లో రూ. 20 కోట్లు, క్రిప్టో ద్వారా నెలకు రూ. 15లక్షలు జమ అయినట్లు గుర్తించారు.

## బెంగళూరులో ప్రైవేటు ఫంక్షన్‌లో పక్కపక్కనే జగన్, కేటీఆర్

- మొదటి పేజి తరువాయి

ఏదో చెబుతుండగా జగన్ వేడుకను తిలకిస్తూ విన్నారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. వారిద్దరు కలిసి బయటి నుంచి ఫంక్షన్ హాలులోకి వస్తున్న వీడియోలు కూడా సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి తొమ్మిదిన్నరేళ్లు బీఆర్ఎస్ అధికారంలో కొనసాగింది. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో మొదటి టర్మ్ తెలుగుదేశం, రెండో టర్మ్ వైసీపీ ప్రభుత్వాలు పాలించాయి. ఈ క్రమంలో 2019 నుంచి ఏపీలోని వైసీపీ ప్రభుత్వం, తెలంగాణలోని బీఆర్ఎస్ ప్రభుత్వం మధ్య సత్సంబంధాలు కొనసాగాయనే ప్రచారం జరిగింది. ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీఆర్ఎస్, ఏపీలో వైసీపీ ఓటమి పాలయ్యాయి. ఇటీవల కేసీఆర్ పై, బీఆర్ఎస్ పదేళ్ల పాలనపై జగన్ సానుకూల వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. ఈ రాజకీయ పరిణామాల నేపథ్యంలో వీరిద్దరు ఒక వేడుకలో కలవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

## ముస్లిం మైనారిటీల సంక్షేమానికి

# కట్టుబడి ఉన్నా

**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

**నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం**

**ఇమామ్, మౌజాన్ లకు గౌరవ వేతనం కల్పించింది చంద్రబాబే**

**ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఘనంగా సత్కరించిన ముస్లిం పెద్దలు**




**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 22:**

తాను ఎమ్మెల్యేగా విజయం సాధించడంలో కీలకపాత్ర వహించిన ముస్లిం మైనారిటీల సంక్షేమానికి అన్ని విధాలా కట్టుబడి ఉన్నారని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఇమామ్, మోసాన్ లకు 90 కోట్ల రూపాయల గౌరవ వేతనం విడుదల చేసిన నేపథ్యంలో, కందుకూరు నియోజకవర్గానికి చెందిన ముస్లిం సోదరులు, మత పెద్దలు ఎమ్మెల్యే నాగేశ్వరావు ని స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరావు మాట్లాడుతూ ఇమామ్, మోసాన్ లకు గౌరవ వేతనం ఇచ్చే కార్యక్రమాన్ని 2014లో ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమల్లోకి తెచ్చారని గుర్తు చేశారు. కందుకూరులో తాను విజయం సాధించడంలో మైనార్టీ సోదరులందరూ ఎంతో కష్టపడ్డారని, వారిని తాను ఎప్పుడు మరిచిపోనని ఎమ్మెల్యే అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఏ ముస్లిం సోదరుడు వచ్చినా, ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం సిఫార్సు చేస్తున్నారని చెప్పారు, పట్టణంలోని కోటకట్ట వీధిలో కబరస్తాన్ అభివృద్ధికి 25 లక్షలతో త్వరలో పనులు చేపట్టబోతున్నట్లు వెల్లడించారు. అలాగే కూటమి ప్రభుత్వం వచ్చాక సుందరయ్య నగర్ లో ఇంటింటికి తాగునీటి కొళాయి ఏర్పాటు చేశామన్నారు. అన్ని వీధులు సి.సి రోడ్లుగా మార్చేందుకు ప్రతిపాదనలు తయారు చేశామని ఎమ్మెల్యే చెప్పారు. లింగసముద్రం మండలం పెదపవనిలో ముస్లిం మైనార్టీలకు సంబంధించిన స్థలం ఆక్రమణకు గురైతే, స్థానిక ముస్లిం సోదరుల అవసరాల మేరకు ఆ స్థలాన్ని సర్వే చేసి చుట్టూ ఫెన్సింగ్ వేయించామని చెప్పారు. కందుకూరు పట్టణంలో ముస్లిం జనాభా దామాషా ప్రకారం రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కౌన్సిలర్ సీట్లు కేటాయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ భాషా, పార్టీ నాయకులు షేక్ రూబీ, షేక్ మున్నా, షేక్ సలాం, షేక్ ఫిరోజ్, ముస్లిం మైనార్టీ జాయింట్ సెక్రెటరీ సయ్యద్ నశీర్,షేక్ ఖాదర్బాషా, జియవుద్దిన్,సయ్యద్ మూస, సయ్యద్ అస్మతుల్లా, షేక్ సలీం, షేక్ గౌస్ బాషా, సయ్యద్ ముస్తాక్, షేక్ సుభాని,గౌస్ బాషా, భాష,ఖుదుస్, సయ్యద్ జహీర్, హఫీజ్,నాయబ్ రసూల్,షేక్ నజీర్ భాష, కాలేశా,షేక్ రఫీ, షేక్ వలిభాష, ఆరిఫ్, రహమతుల్లా,అన్ని మసీదుల అధ్యక్షులు ఇమామ్, మౌజన్ పాల్గొన్నారు.











# పెన్ పవర్ ప్రకాశం

## పంటనష్టం జరిగిన రైతులను ఆదుకోండి

**మొంతా తుఫానుప్రభావంతో గిద్దలూరునియోజకవర్గంలో**

**దెబ్బతిన్న చెరువులు, రోడ్లకు నిధులు మంజూరు చేయండి...**



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 22**

ముఖ్యమంత్రి ని కార్యాలయంలో గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, నియోజకవర్గానికి సంబంధించిన పలు ప్రజాసంబంధిత సమస్యలను నివేదించారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోకరెడ్డి శుక్రవారం రాత్రి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు . ఇదేసందర్భంగా అశోకరెడ్డి ముఖ్యమంత్రి వద్ద గిద్దలూరు ప్రజాసమస్యలను వివరించి అందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ప్రధానంగా ఐటీవలసంభవించిన మొంతా తుఫాను ప్రభావంతో గిద్దలూరు నియోజకవర్గంలో దెబ్బతిన్న చెరువులు , రోడ్ల మరమ్మతులకు అత్యవసర నిధులు మంజూరు చేయాలని, పనులను త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరాన్ని వివరించారు. కాకుండా రైతులకు జరిగిన పంట నష్టానికి తక్షణ పరిహారం చెల్లించి వారిని ఆదుకోవాలని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి ని కోరారు. అదేవిధంగా, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, మద్దతు ధరకు కొనుగోలు నిరంతరంగా కొనసాగేందుకు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే వినతులను ముఖ్యమంత్రి ఆలకించి సానుకూలంగా స్పందించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించనట్లు అశోకరెడ్డి తెలిపారు.

## యన్ జి జి ఓ అసోసియేషన్

# ఒంగోలు మహిళా విభాగం కమిటీ ఎన్నిక

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ నవంబర్ 22**

ఆంధ్రప్రదేశ్ ఎన్జీజివో అసోసియేషన్ ఒంగోలు తాలూకా యూనిట్ మహిళా విభాగం కమిటీని ఏర్పాటు చేస్తూ, ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఒంగోలు తాలూకా అధ్యక్షులు కొత్తపల్లి మంజేష్, ప్రకాశం జిల్లా అధ్యక్షులు కె శరత్ బాబు, కార్యదర్శి అర్ సి హెచ్ కృష్ణా రెడ్డి, ఒంగోలు పట్టణ కార్యదర్శి షేక్ మగ్దం షరీఫ్ ల ఆధ్వర్యం లో శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఒంగోలు తాలూకా లోని వివిధ శాఖల మహిళా ఉద్యోగినులు ఈ కమిటీలో నియమితులయ్యారు. చైర్‌పర్సన్: యస్ జ్యోతి, స్టాఫ్ నర్స్ , జిజిహెచ్




**కో–చైర్‌పర్సన్:1 :** వై. సంతోష కుమారి, జూనియర్ అసిస్టెంట్, జడ్పీ

**కో–చైర్‌పర్సన్:2:** ఐ అలేఖ్య, అసిస్టెంట్ టెక్నికల్ ఆఫీసర్, గుండ్లకమ్మ డివిజన్

**వైస్ చైర్మన్:** జి. దీప్తి, యం మల్లిక, సి హెచ్ మస్తాన్ బి, ఆర్ .సునిలా కుమారి, పి.కవిత.

**కన్వీనర్:** జి సుప్రియకో కన్వీనర్లు: ఐ.అరుణ ప్రణతి, సయ్యద్ షమ్మి. జాయింట్ కన్వీనర్లు కె లావణ్య, యం. సుజాత, కె భూషమ్మ, బి. యామిని,

**ఆర్గనైజింగ్ కన్వీనర్ :** డి దేవమ్మ, కల్చరల్ కన్వీనర్లు జె కిరణ్మయి, పి రోహిణి,స్పోర్ట్స్ కన్వీనర్లు డి శివ జ్యోతి, డి ఆశాలత,

**క్యాషియర్:** యస్ స్వర్ణలత లను నియమించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కొత్తపల్లి మంజేష్ మాట్లాడుతూ, మహిళా ఉద్యోగుల సంక్షేమం, సంఘబలాన్ని పెంపొందించే దిశగా కొత్త కమిటీ చురుకైన పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక అయిన మహిళా కార్యవర్గ సభ్యులు కూడా సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమం లో మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ పి. మాధవి, జిల్లా చైర్ పర్సన్ కె. కోటేశ్వరమ్మ, కన్వీనర్ సి.హెచ్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

# అంకమ్మ తల్లి ఆలయం వద్ద హై టెన్షన్

- రూముల నిర్మాణాన్ని అడ్డుకున్న మాజీ ఎమ్మెల్యే శివరాం
- సర్వే చేసిన తర్వాతే రూములు నిర్మించాలన్న శివరాం
- అంకమ్మ తల్లికి అపచారం చేస్తే పుట్టగతులు ఉండవు అన్న శివరాం
- భారీగా పోలీసుల మోహరింపు
- అరెస్టు చేసిన భయపడను అన్న శివరాం
- ఆ ఉద్దేశమే లేదన్న పోలీసులు









**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 22**

కందుకూరు పట్టణ గ్రామదేవత శ్రీ అంకమ్మ తల్లి ఆలయం వద్ద శనివారం హై టెన్షన్ వాతావరణం చోటుచేసుకుంది. శ్రీ అంకమ్మ తల్లి దేవాలయ రూముల నిర్మాణాన్ని మాజీ ఎమ్మెల్యే దివి శివరాం అడ్డుకున్నారు. గత మూడు రోజులుగా శివరాం ఆలయ ప్రాంగణంలో చెట్టు కింద తిష్ట వేశారు. దీంతో దేవాలయ కార్య నిర్వహణ అధికారి కార్తీక్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కందుకూరు, గుడ్లూరు సిఐలు షేక్ అన్వర్ బాషా, మంగారావు, పట్టణ, రూరల్, ఉలవపాడు, గుడ్లూరు ఎస్సైలు శివ నాగరాజు, మహేంద్ర నాయక్, అంకమ్మ, వెంకట్రావు తోపాటు భారీగా పోలీసులు మోహరించారు. ఓవైపు దివి శివరాం, మరోవైపు పోలీసులు వాదోపవాదనల మధ్య ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. అయితే శివరామ్ ను అరెస్టు చేయడానికే అంతమంది పోలీసులు వచ్చి ఉంటారని అందరూ అనుకున్నారు. కానీ పోలీసులు మాత్రం ఎవరి ఆదేశాలు వచ్చాయో తెలియదు కానీ మాకు ఆ ఉద్దేశమే లేదని కేవలం బందోబస్తుకు మాత్రమే వచ్చామని తెలిపారు. కోర్ట్ ఆఫ్ ఆర్డర్ కు భిన్నంగా రూములు ఎలా నిర్మిస్తారని శివరాం నిలదీశారు. మీరు ఏమైనా ఉంటే కోర్టుకు వెళ్లాలని ఆలయ ఈవో ఫిర్యాదు మేరకు బందోబస్తు కొచ్చామని సిఐ అన్వర్ బాషా అన్నారు. ఈ ఓ ఫిర్యాదు చేసిన వెంటనే మీరు వచ్చారని గత మూడు రోజుల క్రితం నేను ఇచ్చిన ఫిర్యాదుకు మీరు ఏం చెప్తారని శివరాం నిలదీశారు. ఎవరు చెప్తే మీరు ఇక్కడికి వచ్చారని పోలీసులను శివరాం అడిగారు. మేము కేవలం బందోబస్తు కోసం మాత్రమే వచ్చామని సిఐ తెలిపారు. ఇక్కడి నుంచి వెళ్లే ప్రసక్తే లేదని కావాలంటే అరెస్టు చేసుకోండి బెయిలు కు కూడా అప్లై చేయను అని నేను నేరుగా మా ముఖ్యమంత్రి చంద్రబాబు దగ్గర తేల్చుకుంటానని శివరాం ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యాహ్నం కూలీలు మెల్లగా పనులు ప్రారంభించడంతో శివరాం ఆగ్రహం వ్యక్తం చేసి రోజువారి కూలి నేను ఇస్తానని మీరు వెళ్లిపోవాలని సూచించారు. అమ్మవారికి అపచారం కలిగిస్తే ఎవరికైనా పుట్టగతులు ఉండవని ఇప్పటికే ఐదుగురు ఆ ఫలితం అనుభవించారని అన్నారు. మూడు రోజుల నుంచి స్థలాన్ని సర్వే చేయమన్న ఎందుకు చేయడం లేదని శివరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వే చేసిన అనంతరం మాత్రమే రూములు నిర్మించాలని భీష్మించు కూర్చున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు శివరాం అక్కడే కూర్చున్నారు. పోలీసులు మాత్రం అటు శివరామ్ ను అరెస్టు చేయలేక ఇటు సర్ది చెప్పలేక అడకత్తెరలో పోక చెక్కలాగా సతమతమయ్యారు. ఈవో కార్తీక్ మాత్రం శివరాం దరిదాపులకు రాకపోవడం గమనార్హం.


# ఆప్యాయత, నమ్మకం, పట్టుదలకు ప్రతీకలు యాదవ సోదరులు

### కూటమి ప్రభుత్వ విజయంలో యాదవ సోదరుల మద్దతు మరువలేనిది

### గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి -ఎమ్మెల్యే ముత్తుముల చొరవతోనే యాదవులకు సముచిత పదవులు

### కూటమి పాలనలో మార్కెట్ యార్డ్, సొసైటీ బ్యాంక్ చైర్మన్లు, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మెంబర్, నామినేటెడ్ పదవులు

### కార్తీక వనభోజన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ను ఘనంగా సన్మానించిన యాదవులు










**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 22**

ఆప్యాయత, నమ్మకం, పట్టుదలకు యాదవులు ప్రతీకలుగా నిలుస్తారని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. గిద్దలూరు మండలం, కృష్ణంశెట్టిపల్లె గ్రామ సమీపంలోని శ్రీ భీమలింగేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం గిద్దలూరు నియోజకవర్గ యాదవులు నిర్వహించిన కార్తీక వనభోజన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మొదటగా భీమ లింగేశ్వర స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆత్మీయసభలో పాల్గోన్నారు. ఈ సందర్బంగా యాదవ ప్రముఖులు మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గ చరిత్రలో యాదవ సోదరులకు సముచిత స్థానం కల్పించిన ఘనత అశోక్ రెడ్డి దేయని, నియోజకవర్గ చరిత్రలో మొట్టమొదటిసారిగా గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని యాదవులకు కేటాయించడం చాలా సంతోషకరమైన విషయం అని, అదే విధంగా శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మెంబర్, సొసైటీ బ్యాంక్ చైర్మన్ లు ఇలా తెలుగుదేశం పార్టీలో నామినేటెడ్ , పార్టీ పదవులు కల్పించి తమకు గౌరవప్రదమైన స్థానం కల్పించారని, రాజకీయ ప్రస్థానంలో గతంలో ఎన్నడూ లేని పదవులు నేడు యాదవులకు కేటాయించడం చాలా హర్షనీయమని అందుకు మూల కారణమైన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కి నియోజకవర్గ యాదవ సోదరుల తరుపున ప్రత్యేకమైన ధన్యవాదములు తెలుపుతూ, ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈసందర్బంగా సభను ఉద్దేశించి ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ కార్తీక సమారాధన కార్యక్రమం ఎంతో ఆధ్యాత్మికతతో ఒక మాసం పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆత్మీయ బంధువులతో కలిసి జరుపుకునే పండుగ వాతావరణం అన్నారు. 2024 ఎన్నికల్లో తన విజయానికి అన్నీ వర్గాల ప్రజలతో పాటు నియోజకవర్గంలోని యాదవులు చేసిన కృషి మరువలేనిదన్నారు. పార్టీలో కష్టపడిన ప్రతీ ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందన్నారు. తమకు ఏ సమస్య వచ్చిన వెన్నంటి ఉంటానన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి బడుగు బలహీనవర్గాలకు సంక్షేమం అందించటమే లక్ష్యంగా పాలన సాగిస్తుందని, గ్రామాల్లో అభివృద్ధి చేయటం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు ఈ వేదిక పై మొంధా ఫైటర్ గా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఇరిగేషన్ వర్క్ ఇన్స్పెక్టర్ బొర్రా శేఖర్ యాదవ్ ను ఎమ్మెల్యే పూలమాల శాలువా వేసి సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ విద్యా సంస్థల అధినేత బుడతా తిమ్మయ్య, గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మెంబర్ బోనేని రవణమ్మ , కంభం జడ్పీటీసీ సభ్యురాలు కొత్తపల్లి జ్యోతి, మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి ఆంజనేయులు, బోనేని వెంకటేశ్వర్లు, సర్పంచులు ఆవుల రాజగోపాల్, పసుపుల మల్లీశ్వరయ్య, గిద్దలూరు పట్టణ కౌన్సిలర్లు బిల్లా రమేష్, బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, తెలుగుదేశం నాయకులు కొత్తపల్లి శ్రీను, బొర్రా రాఘవేంద్ర యాదవ్, వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు చల్లా బాల నరసింహులు,, యాదవ సంఘం నాయకులు జింకా వెంకటేశ్వర్లు, ఓబిలిబోయిన వెంకటయ్య, నంద్యాల శ్రీనివాసులు, కమ్మనేతుల విజయరామరాజు, కొత్తకోట పోలయ్య, వేల్పుల మహేంద్ర, చల్లా రమేష్, బలగాని నరసింహులు మరియు యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గోన్నారు.


## వెంకటేశ్వర స్వామి సన్నిధిలో రేనాటి వెంకటేశ్వర్లు



**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 22**

వరికుంటపాడు శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో శనివారం సి.ఎస్.పురం పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి రేనాటి వెంకటేశ్వర్లు, మండల ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి సుభాష్ దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గోత్రనామాలు మంత్రోచ్చారణలతో పూజలు నిర్వహించి వారికి ఆశీర్వచనాలు చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

## సివిల్ సర్వీస్ పరీక్షల సన్నద్ధతకు ఉచిత శిక్షణ



**గిద్దలూరు,పెన్ పవర్, నవంబర్ 22**

సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న బిసి, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఎపి బిసి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు గిద్దలూరు బిసి సహాయ సంక్షేమాదికారి దమ్మాల హరి ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 17 నుంచి 25 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోగలరు. దరఖాస్తుదారులకు స్క్రీనింగ్ టెస్ట్ డిసెంబర్ 5వ తేదీన నిర్వహిస్తారు. ఈ టెస్ట్ లో అరత పొందినవారికి డిసెంబర్ 10 నుంచి విజయవాడ లోని గొల్లపూడిలోని బిసి స్టడీ సర్కిల్ నందు శిక్షణ ఇస్తారు. సివిల్ సర్వీసెస్ పరీక్షలు రాయడానికి అర్హులైన వారు పదో తరగతి,ఇంటర్మీడియట్, డిగ్రీ సర్టిఫికెట్ల నకళ్ళు,కుల, ఆదాయ ధ్రువీకరణ (ఒక లక్ష మేరకు) పత్రాల నకళ్ళు,ఆధార్, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలతో ఒంగోలు కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ప్రభుత్వాసుపత్రి సముదాయంలోని ఎపి బిసి స్టడీ సర్కిల్ లో ఈ నెల 17 నుంచి దరఖాస్తు చేసుకోవచ్చు. పూర్తి వివరాలకు 08592-231232,9989285530,8985090926 ఫోన్ నెంబర్ల ను సంప్రదించాలని హరి ప్రసాద్ ఆ ప్రకటనలో కోరారు.

## ఉపాధి హామీపై ప్రత్యేక గ్రామసభలు




**పుల్లల చెరువు పెన్ పవర్ నవంబర్ 22**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం పుల్లల చెరువు మండలంలోని అన్ని పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం పై ప్రత్యేక గ్రామసభలు ఘనంగా జరిగాయి. పథకం అమలు పారదర్శకతను పెంచడమే ఈ సమావేశాల ప్రధాన ఉద్దేశమని ఎంపీడీవో తెలిపారు.గ్రామసభల్లో జాబ్ కార్డుల పరిశీలనకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. గ్రామస్థుల జాబ్ కార్డులను సిబ్బంది సవివరంగా చెక్ చేయగా, కొత్త దరఖాస్తులను కూడ స్వీకరించారు. ఈ-కేవైసీ తప్పనిసరి చేసిన నేపథ్యంలో, కార్మికులను ఇబ్బంది పెట్టకుండా కార్యక్రమంలోనే అక్కడకక్కడే ఈ-కేవైసీ నిర్వహించారు.ఇటీవలి కాలంలో తొలగించిన జాబ్ కార్డుల జాబితాను గ్రామసభలో బహిరంగంగా చదివి వినిపించారు. అర్హుల పేర్లు పొరపాటున తొలగిస్తే వెంటనే విచారణ చేసి పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. ఎలాంటి అన్యాయం జరగకుండా అత్యంత పారదర్శకంగా కార్యక్రమం సాగినట్లు అధికారులు పేర్కొన్నారు.అదే సమయంలో పనుల కోసం గ్రామస్థుల నుంచి డిమాండ్లు స్వీకరించారు. ఉపాధి హామీ పథకంలో పని డిమాండ్ కార్మికుల హక్కు అని, అందరికీ అవగాహన కల్పించామని సిబ్బంది తెలిపారు.ప్రతి పంచాయతీలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, సర్పంచులు, వార్డు సభ్యులు సమన్వయంతో పాల్గొనడంతో గ్రామసభలు శాంతియుతంగా జరిగాయి. ప్రజలు విశేషంగా హాజరై సంతృప్తి వ్యక్తం చేశారు.కార్మికుల నుంచి రైతుల వరకు అందరి సమస్యలను విని వెంటనే చర్యలు తీసుకోవడం ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచిందనీ ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది,సచివాలయ సిబ్బంది,గ్రామల ప్రజలుపాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ జాబ్ కార్డులు మంజూరు.




**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 22**

అర్హులైన వారందరికీ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జాబ్ కార్డులు మంజూరు చేస్తామని కొమరోలు ఎంపీడీవో సానికొమ్ము సత్యం తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన వారికి కొత్తగా జాబ్ కార్డులు మంజూరు చేయడం, అనివార్య కారణాల వలన రద్దు చేయబడిన జాబ్ కార్డులను తిరిగి పునరుద్ధరించేందుకు వీలుగా శనివారం కొమరోలు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ పథకం ఏపీఓ మహాలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు .అందులో భాగంగా బాదినేని పల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు బాదినేని పల్లె సర్పంచ్ ముత్తుమలు జయరామిరెడ్డి అధ్యక్షత వహించగా, ఎంపీడీవో సానికొమ్ము సత్యం, డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు , బాదినేని పల్లె తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్చార్జి ముత్తుముల ఎల్లారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఎంపీడీవో సత్యం మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు పొందేందుకు ,పక్కా గృహాలు మంజూరు తదితర అవసరాలకు జాబ్ కార్డులు ఎంతో అవసరం అని పేర్కొన్నారు. అందువల్ల అర్హులైన వారందరికీ జాబ్ కార్డులు మంజూరు చేయటంతో పాటు గతంలో రద్దు అయిన జాబ్ కార్డులను పునరుద్ధరించడానికి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లుగా ఆయన తెలిపారు. అందువల్ల అర్హులైన లబ్ధిదారులు కొత్త జాబ్ కార్డులకు, రద్దు చేయబడిన జాబ్ కార్డుల పునరుద్ధరణకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. అంతేకాక కూలీలకు వంద రోజులు పని దినాలు కల్పించడం తోపాటు అవసరమున్న చోట పనులు చేసేందుకు ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించేందుకు గ్రామ సభ నిర్వహిస్తున్నామని ,కావున ప్రజలు గ్రామ సభను సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని ఆయన కోరారు. బాదనేనిపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు యూనిట్ ఇన్చార్జి ముత్తుముల ఎల్లారెడ్డి మాట్లాడుతూ అర్హులైన వారందరూ జాబ్ కార్డులకు దరఖాస్తులు చేసుకోవాలని ,అలాగే పనుల గుర్తింపుకు సూచనలు సలహాలు ఇవ్వాలని కోరారు .ఆ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ ,ఫీల్డ్ అసిస్టెంట్, ఆ గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు వి రాజారెడ్డి , ఎర్రబోయిన నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు నోమాన్ ఖాన్, అనిల్ ఎంపిక



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ నవంబర్ 22**

రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న యస్ జి యఫ్ యు 14,యు 17 కబడ్డీ పోటీలకు స్థానిక ప్రభుత్వ పాఠశాల కు చెందిన విద్యార్థులు ఎంపిక అయ్యారని ప్రధానోపాధ్యాయులు యం డి ఖాసీం తెలిపారు. తమ పాఠశాల లొ తొమ్మిదవ తరగతి చదువుతున్న మహమ్మద్ నోమాన్ ఖాన్, పదవతరగతి చదువుతున్న అనిల్ లు విద్యలో రాణిస్తూనే కబడ్డీ క్రిడలో తమ ప్రతిభను చాటరాని అన్నారు. రాష్ట్ర స్థాయి యస్ జి యఫ్ పోటీలలో యర్రగొండపాలెంకు, పాఠశాల కు గర్వకారణం అని అన్నారు. ఈ సందర్బంగా ఎంపిక అయిన విద్యార్థులకు, వారి ఎంపికకు కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు టీ, త్రినాద్, మ్యాద్యు లను అయన అభినందించారు. కార్యక్రమం లొ యం ఈ ఓ పి, అంజనేయులు విద్యార్థులను, ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపి మరిన్ని విజయాలు సాధించాలని కోరారు.

## జాబ్ కార్డుల వలన ప్రయోజనాలు అనేకం.

### కొమరోలు ఉపాధి హామీ పథకం ఏపీవో మహాలక్ష్మి దేవి.




**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 22**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పొందే జాబ్ కార్డుల వలన అనేక ప్రయోజనాలు ఉంటాయని కొమరోలు ఉపాధి హామీ పథకం ఏపీఓ ఆర్ మహాలక్ష్మి దేవి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులైన లబ్ధిదారులకు కొత్త జాబ్ కార్డులు మంజూరు చేయడం, గతంలో మంజూరై రద్దయిన జాబ్ కార్డులను పరిశీలించి పునరుద్ధరించటం తోపాటు కొత్త పనులు గుర్తింపుకు ప్రజల సూచనలు సలహాలు పొందేందుకు శనివారం కొమరోలు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఏపీ ఓ మహాలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. అందులో భాగంగా శనివారం సాయంత్రం కొమరోలు లోని గ్రామ సచివాలయాల ప్రాంగణంలో గ్రామసభ నిర్వహించారు. ఆ సభకు కొమరోలు ఉపసర్పంచ్ డి రమణయ్య అధ్యక్షత వహించగా, కొమరోలు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి బ్రహ్మయ్య, ఏపీ ఓ మహాలక్ష్మి దేవి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఏపీ ఓ మాట్లాడుతూ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పొందే జాబ్ కార్డుల వలన అనేక ఉపయోగాలు ఉన్నాయన్నారు. ఉపాధి హామీ పథకం కూలీ పనులు పొందేందుకు జాబ్ కార్డు తప్పనిసరి అని, అంతేకాక పక్కా గృహాల మంజూరు తదితర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు జాబ్ కార్డు లు అవసరమని ఆమె తెలిపారు. అందువల్ల అర్హులైన వారందరూ కొత్త జాబ్ కార్డులకు దరఖాస్తులు చేసుకోవాలని ,అంతేకాక గతంలో మంజూరై వివిధ కారణాల వలన రద్దయిన జాబ్ కార్డుల పునరుద్ధరణకు కూడా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి బ్రహ్మయ్య మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా కొత్త పనులు మంజూరుకు ప్రజలు తమ వంతుగా సూచనలు సలహాలు ఇవ్వాలని కోరారు. ఆ సందర్భంగా ప్రజలు కొత్త పనుల మంజూరుకు ప్రతిపాదనలు చేశారు. ఆ కార్యక్రమంలో 12 మంది కొత్త జాబ్ కార్డులకు దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమంలో కొమరోలు గ్రామ సచివాలయ కార్యదర్శి ఓ ఆర్ జనార్దన్ రెడ్డి ,గ్రామ సచివాలయ సిబ్బంది,,ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ చంద్రమోహన్, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.




## గిద్దలూరులో ఆహార భద్రత అధికారుల తనిఖీలు




**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 22**

గిద్దలూరు పట్టణంలో ఆహార భద్రత అధికారి శివతేజ శుక్ర, శనివారాల్లో పలు హోటళ్లు, బేకరీలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, కిరాణా దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా దుకాణదారులు తప్పనిసరిగా ఆహార భద్రత నియమాలు పాటించాలని, పరిశుభ్రత, నాణ్యత, గడువు తేదీల పట్ల ప్రత్యేకంగా జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన, శుభ్రమైన ఆహారం అందించడం ప్రతి వ్యాపారి బాధ్యత అని స్పష్టం చేశారు. అదేవిధంగా ఎక్కడైనా ఆహారంలో నాణ్యత లోపాలు, గడువు తీరిన ఉత్పత్తులు లేదా పరిశుభ్రత లాంటి అంశాల్లో సమస్యలు గమనించిన ప్రజలు వెంటనే ఆహార భద్రత విభాగానికి ఫిర్యాదు చేయాలని అధికారి సూచించారు. ఆహార భద్రత పై ఎవరూ రాజీపడకూడదని, ఈ తరహా తనిఖీలు మరింత కఠినంగా కొనసాగనున్నాయని శివతేజ తెలిపారు.

# జాతీయ సేవా పథకం ముగింపు కార్యక్రమం








**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 22**

కళాశాల ఆవరణలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్ అన్నారు కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం 2025 ముగింపు కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్ మాట్లాడుతూ కళాశాలలో చదువుతున్న చివరి సంవత్సరం విద్యార్థుల ఆధ్వర్యంలో జరిగిన జాతీయ సేవా పథకం లో భాగంగా కళాశాల ప్రాంగణ శుభ్రతతో పాటు శీలం వారి పల్లి గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టి రోడ్లపై బ్లీచింగ్ చల్లి శానిటేషన్ పనులను చేపట్టామని , ఇండియన్ రెడ్ క్రాస్ ఒంగోలు వారిచే రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని రక్తదాన శిబిరంలో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొని రక్తదానం చేశారని అన్నారు శీలంవారిపల్లి అంగన్వాడీ కేంద్రంలో మహిళా సాధికారతపై అవగాహన సదస్సు లో భాగంగా గర్భిణీలు బాలింతలకు సమతుల్య పోషకహారం ప్రాముఖ్యతను విద్యార్థులు అవగాహన కార్యక్రమం నిర్వహించారని అలాగే వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు డిజిటల్ వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం చేపట్టి రైతులకు వ్యవసాయంపై అవగాహన కల్పించారు సామాజిక మాధ్యమాల వినియోగంపై గ్రామంలో విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు ఇటీవల నేషనల్ హైవే లో గేదెలు రోడ్డు ప్రమాదంలో మరణిస్తున్న నేపథ్యంలో పశు సంరక్షణ రోడ్డు భద్రతపై విద్యార్థులు పశు పోషకులకు అవగాహన కల్పించి పశు శాఖ ఆధ్వర్యంలో కోయిలంపాడు మిట్టపాలెం గ్రామాలలో గేదెలకు రేడియం మెడ బ్రాండ్లను కట్టారు ఈ బ్రాండ్ల ద్వారా డ్రైవర్లు చీకటిలో గేదెలను గమనించడానికి సహాయపడతాయని ప్రమాదాలు తగ్గించుటకు ఉపయోగపడతాయని అన్నారు పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవుతుందని, పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని డీన్ పి వీరన్న గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డిస్ట్రిక్ట్ అకాడమిక్ ఫోరం సభ్యులుగా డాక్టర్ మొర్రి.పిచ్చయ్య ఎంపిక.



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 22**

గిద్దలూరు పట్టణానికి చెందిన రాష్ట్ర ఉత్తమ హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ పిచ్చయ్య ను డిస్ట్రిక్ట్ అకాడమిక్ ఫోరం సభ్యులుగా ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలు జారీ చేశారు. వీరు కొమరోలు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అల్లీనగరంలో హిందీ ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. డ్యూటీ నిర్వహణలో భాగంగా జిల్లాలోని పాఠశాలల విద్యా ప్రమాణాలను పర్యవేక్షించి మెరుగు పరచడం, ఉపాధ్యాయులకు ఉత్తమ బోధనా పద్ధతులను తెలియజేయడం, మూల్యాంకన ప్రక్రియలను పరిశీలించి మెరుగుపరచడం, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను అంచనా వేసి అభివృద్ధికి చర్యలు రూపొందించడం, క్లస్టర్ కాంప్లెక్స్ శిక్షణ తరగతులు సజావుగా జరిగేందుకు అవసరమైన సలహాలు ఇవ్వడం, పర్యవేక్షించిన విషయాలను జిల్లా విద్యాశాఖ అధికారులకు పంపించడం వంటి విధులు నిర్వహించాల్సి ఉంది.

## చంద్రబాబు ప్రభుత్వంలో పేదలకు అన్యాయం

**మార్కాపురం ఆర్.సి ఇంచార్జ్ పెన్ పవర్ నవంబర్ 22**

పేదలు,బడుగు,బలహీన వర్గాల వారికి వైద్య విద్యను దూరం చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వం కుట్ర పన్నిందని 18 బ్లాక్ ఇంచార్జ్ సయ్యద్ గఫూర్, 17వ బ్లాక్ ఇంచార్జ్ షేక్ కరిముల్లా అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని18వ 17వ బ్లాక్ లలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సయ్యద్ గఫూర్, షేక్.కరిముల్లా మాట్లాడుతూ అధిక ఖర్చులతో కూడుకున్న వైద్య విద్యను పేద, బడుగు, బలహీన వర్గాలను అందుబాటులోకి తెచ్చేలా గత వైసిపి ప్రభుత్వం లో మాజీ సీఎం వైఎస్ జగన్ 17 మెడికల్ కాలేజీలను రాష్ట్రానికి తీసుకువచ్చారన్నారు. అయితే చంద్రబాబు ప్రభుత్వం మాత్రం వాటి ప్రైవేటీకరణకు యత్నిస్తుందన్నారు. మెడికల్ కళాశాలల నిర్మాణానికి నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు. కోటి సంతకాల సేకరణతో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో 17 బ్లాక్ అధ్యక్షులు గుర్రం వెంకటేశ్వర్లు, సయ్యద్ సర్దార్, షేక్ ఖాసిం (సీఎం), షేక్ కరీముల్లా,ఎగ్గు నారాయణ, డి కాసయ్య, షేక్ ఇమామ్, షేక్ రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.



## కొత్త జాబ్ కార్డుల కొరకు 135 దరఖాస్తులు స్వీకరణ

**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 22**



కొత్త జాబ్ కార్డులు మంజూరు చేయాలని కోరుతూ కొమరోలు మండలంలోని 14 గ్రామ పంచాయతీల నుంచి 135 దరఖాస్తులు అందాయని ఉపాధి హామీ పథకం ఏపీఓ ఆర్ మహాలక్ష్మి దేవి తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు కొత్త జాబ్ కార్డులు మంజూరు చేయడం, గతంలో మంజూరు చేసిన జాబ్ కార్డులు వివిధ కారణాలవల్ల రద్దు చేయబడిన సంఘటనలలో తిరిగి జాబ్ కార్డులను పునరుద్ధరించడం, కొత్త పనులు గుర్తింపుకు ప్రజల సూచన సలహాలు స్వీకరించడం తదితర అంశాలకు సంబంధించి శనివారం కొమరోలు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఏపీవో మహాలక్ష్మి దేవి ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు .ఆ సందర్భంగా ప్రజలు కొత్త జాబ్ కార్డుల కొరకు గతంలో మంజూరై రద్దు అయిన జాబ్ కార్డుల స్థానంలో కొత్త జాబ్ కార్డులు మంజూరు చేయాలని కోరుతూ అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నారు. వాటితో పాటు కొత్త పనుల గుర్తింపుకు గ్రామసభలలో ప్రజల సూచనలు సలహాలు స్వీకరించారు. శనివారం నిర్వహించిన గ్రామసభలలో మండల వ్యాప్తంగా కొత్త జాబ్ కార్డుల కొరకు 135 దరఖాస్తులు అందాయని వాటిని పరిశీలించి అర్హులైన వారందరికీ కొత్త జాబ్ కార్డులు మంజూరు చేస్తామని, వాటితో పాటు వివిధ కారణాల వలన రద్దయిన జాబ్ కార్డులను పునరుద్ధరిస్తామని ఆమె తెలిపారు. ప్రజల సూచన సలహాల మేరకు కొత్త పనులను గుర్తించి వాటి అమలుకు కృషి చేస్తామని ఏపీవో తెలిపారు.

## ఉపాధి హామీపై స్పెషల్ గ్రామసభలు

### గ్రామ సభలో పాల్గొన్న ఎంపీడీవో వి ప్రతాపరెడ్డి






**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 22**

ఉపాధి హామీ పథకం ప్రజలకు పారదర్శకతను చేరువ చేయడం , జాబ్ కార్డు లేని ఉపాధి హామీ కూలీలకు గ్రామస్థాయిలోనే అందుబాటులోకి తేవడం ఈ గ్రామసభ ల ప్రధాన ఉద్దేశమని ఎంపీడీవో వి ప్రతాపరెడ్డి అన్నారు మండల పరిధిలోని 23 గ్రామపంచాయతీలలో శనివారం ఉపాధి హామీ పథకం స్పెషల్ గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వి. ప్రతాపరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు ఉపాధి హామీ పథకంపై స్పష్టమైన అవగాహన కల్పించారు. గ్రామంలో శాశ్వత నివాసం ఉంటూ ఇప్పటికీ జాబు కార్డు లేని కార్మికులకు తక్షణమే జాబు కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు అదేవిధంగా నూతన వివాహాలు అయిన కుటుంబాలలో కొత్తగా చేరిన వారికి జాబు కార్డు లో పేర్లు యాడ్ చేసుకునే అవకాశముందని కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా పేరు నమోదు కాకుండా ఉంటే గ్రామ సభలో దరఖాస్తు చేసుకుని వెంటనే నమోదు చేయించుకోవచ్చని సూచించారు. ఉపాధి కోరిన ప్రతి అర్హునికి ఉపాధి హామీ పనులు కల్పించేలా ప్రణాళికలను రూపొందిస్తామని, ఉపాధి పనులు కోరుకునే ఉపాధి కూలీలు ఉపాధి హామీ సిబ్బందికి డిమాండ్ ద్వారా తమ వివరాలను అందజేస్తే ఉపాధి పనులను తక్షణమే ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈకేవైసీ పూర్తిచేయని ఉపాధి కూలీలు ఇకపై పనులకు వెళ్లే అవకాశం ఉండదు కాబట్టి ఈకేవైసీ చేయించని ఉపాధి కూలీలు వెంటనే తమ ఆధార్ లింకింగ్, బయోమెట్రిక్ ధృవీకరణ వంటి ఈకేవైసీ ప్రక్రియను వెంటనే పూర్తి చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏపీవో సుబ్బారావు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఈసీ, ఆయా గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## స్వామిత్ర పథకం ద్వారా ప్రజలకు సమగ్ర ఆస్తి హక్కు పత్రాలు మంజూరు.




**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 22**

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్వా మిత్ర పథకం ద్వారా ప్రజలకు వారి సమస్త ఆస్తులకు సంబంధించిన ఆస్తి హక్కు పత్రాలను అందజేస్తున్నామని కొమరోలు ఎంపీడీవో సానికొమ్ము సత్యం తెలిపారు. కొమరోలు మండలంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న స్వామిత్ర గ్రామసభలలో భాగంగా శనివారం కొమరోలు మండలం బాదినేని పల్లి గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఆ సభకు ఆ గ్రామ సర్పంచ్ జయరామిరెడ్డి అధ్యక్షత వహించగా ,ఎంపీడీవో సత్యం, డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు, బాదినేనిపల్లి గ్రామ పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు, యూనిట్ ఇన్చార్జి ముత్తుముల ఎల్లారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు . ఆ కార్యక్రమంలో ఆ గ్రామపంచాయతీ లోని ప్రజలకు సంబంధించిన వ్యక్తిగత ఆస్తి వివరాలను డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు చదివి వినిపించారు. ఆ సందర్భంగా ప్రజల నుంచి ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం కాలేదని ఎంపీడీవో తెలిపారు .అర్హులైన వారందరికీ సమగ్ర ఆస్తి హక్కు పత్రాలను అందజేస్తామని తెలిపారు .ఆ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యం ,డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు ,సర్పంచ్ జయరామిరెడ్డి, తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్చార్జి ముత్తుముల ఎల్లారెడ్డి ,తెలుగుదేశం పార్టీ నాయకులు వేమిరెడ్డి రాజారెడ్డి, ఎర్రబోయిన నారాయణ ,సూరవారి పల్లె గ్రామ సచివాలయ కార్యదర్శి, రెవెన్యూ రెవిన్యూ అధికారి, ఇంజనీరింగ్ అసిస్టెంట్, సర్వేయర్ , డిజిటల్ అసిస్టెంట్ తోపాటు ఆ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## అర్హులైన వారికి జాబ్ కార్డుల పునరుద్ధరణకు చర్యలు

### జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ జోసఫ్ కుమార్



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 22**

ప్రకాశం జిల్లా పంచాయతీలలో ఉపాధి హామీ పథకములో భాగంగా 729 గ్రామ పంచాయతీలలో జాబ్ కార్డ్స్ శానిటేషన్ పై ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించినట్లు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ జోసఫ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. శనివారం నాగులుప్పలపాడు గ్రామ పంచాయతీలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ గ్రామ సభలో ఇటీవల ఈ– కేవైసీ సమస్యల కారణంగా రద్దు / తొలగింపు అయిన జాబ్ కార్డులను మళ్లీ పరిశీలించి, అర్హులైన వారికి వెంటనే పునరుద్ధరణ చర్యలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. అలాగే, కొత్త జాబ్ కార్డ్స్ అవసరమైన వారు తమ వివరాలను గ్రామ సభలోనే పంచాయతీ కార్యదర్శి కి సమర్పించవలసిందిగా సూచించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పని కోరేవారు కూడా ఈ గ్రామ సభలో పని కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ నేపథ్యంలో, ప్రకాశం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయితీలలో నిర్వహించిన గ్రామ సభల్లో 9534 కుటుంబాలు వారు కొత్త జాబ్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నారని, అలాగే, జిల్లా వ్యాప్తంగా తొలగించబడిన 39,677 జాబ్ కార్డులకు సంబంధించిన సరైన కారణాలను గ్రామ సభల ద్వారా గుర్తించి, ఆ వివరాలను సభలో ప్రజలకు చదవి వినిపించి, అనంతరం సంబంధిత సమాచారాన్ని మొబైల్ అప్లికేషన్లో అప్లోడ్ చేయడం జరిగిందని తెలిపారు.

## ప్రతి ఒక్కరూ ఈ-కేవైసీ చేయించుకోవాలి...




**పుల్లల చెరువు పెన్ పవర్, నవంబర్ 22**

పుల్లలచెరువు మండలం ఐ.టి.వరం గ్రామంలో ఉపాధి హామీ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో గ్రామసభను నిర్వహించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి పుల్లలచెరువు టీడీపీ పార్టీ మండల అధ్యక్షుడు పొట్ల గోవిందు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డులు ఉన్న ప్రతి కార్మికుడు తప్పనిసరిగా ఇ-కేవైసీ పూర్తి చేయించుకోవాలని అన్నారు. ఇ-కేవైసీ చేయించుకోవడం ద్వారా కార్మికుల వివరాలు ఆధారితమవడంతో పాటు, వేతనాలు ఆలస్యం కాకుండా నేరుగా వారి ఖాతాల్లో జమయ్యే అవకాశం ఉంటుందని వివరించారు. అలాగే ఉపాధి హామీ పనుల ప్రయోజనాలు, కార్మికులకు లభించే హక్కులు, పథకం పారదర్శకత కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలను గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రతినిధులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జడ్పీ హైస్కూల్లో నవంబర్ నెల పాఠశాల సముదాయ సమావేశం





**మార్కాపురం టౌన్ పెన్ పవర్ నవంబర్ 22**

మార్కాపురం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల వేదికగా మండల పరిధిలోని ప్రభుత్వ ఆధీనంలో ఉన్నటువంటి వివిధ పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు శనివారం కాంప్లెక్స్ సముదాయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షత వహించగా నోడల్ అధికారిగా మండల విద్యాశాఖ అధికారి రాందాస్ నాయక్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్టు ఉపాధ్యాయులు ఎస్జీటీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రగతి, పదవ తరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రణాళిక డిసెంబర్ నెలలో జరగబోవు మెగా పి.టి.యం గురించి చర్చించారు. ఎస్ సి ఇ ఆర్ టి వారు విడుదల చేసిన టైం టేబుల్ ప్రకారం సబ్జెక్టు వారీగా సముదాయ సమావేశాలు నిర్వహించటం జరిగిందని నోడల్ అధికారి రాందాస్ నాయక్ తెలియజేశారు. ఈ సమావేశాల ద్వారా ఉపాధ్యాయులు మెలుకువలతో కూడిన విద్యాబోధన చేసి విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి కోరారు.

# నుడా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి





**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 22:**
శనివారం నెల్లూరులో జరిగిన నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (నుడా) సమావేశంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణ , జిల్లాలోని ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కందుకూరు మున్సిపాలిటీ అభివృద్ధిపై సుదీర్ఘచర్చ జరిగింది. కందుకూరులో ఏర్పాటుచేసిన ఎంఐజి లే అవుట్, గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యానికి సాక్ష్యంగా నిలిచిందని, లేఅవుట్ లో మౌలిక వసతులు కూడా కల్పించలేదని ఎమ్మెల్యే నాగేశ్వరరావు సమావేశంలో ప్రస్తావించారు. గతంలో ప్లాట్లు కొన్నవారి పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. అక్కడ రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉందన్నారు. మిగిలిన ప్లాట్ల అమ్మకాల విషయంలో కొత్తగా విధివిధానాలు రూపొందించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు. అలాగే పట్టణంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రోడ్ల వెడల్పు, ఇతర పనుల గురించి సమావేశంలో పాల్గొన్న వారికి ఎమ్మెల్యే నాగేశ్వరరావు వివరించారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కందుకూరు మున్సిపాలిటీ పరిధిలో అనధికార లేఅవుట్లలో స్థలాలు, ప్లాట్లు కొనుగోలు చేసిన వారు, వెంటనే వాటిని క్రమబద్ధీకరించుకుని ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక కందుకూరు పట్టణంలో భారీగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపైన చర్చించామని ఎమ్మెల్యే తెలిపారు. నుడా నుంచి విడుదలయ్యే నిధులు, వాటితో ఇంకా చేపట్టాల్సిన పనులపై సమీక్ష జరిపి ప్రణాళికలు రూపొందించామని ఆయన వెల్లడించారు. నిరంతర అభివృద్ధి పనులకు మంత్రి నారాయణ ఎంతగానో సహకారం అందిస్తున్నారని, కందుకూరు ప్రజల తరపున ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టణ ప్రాంత అభివృద్ధికి అడిగిన వెంటనే నిధులు విడుదల చేయడం సంతోషంగా ఉందన్నారు.

## యువతకు ఉపాధి అవకాశాలను విస్తృత పరచడం లక్ష్యం

**- ఏ పి ఎస్ ఎస్ డి సి రవితేజ**






**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ నవంబర్ 22**
పట్టణ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలను విస్తృతంగా కల్పించడమే తమ లక్ష్యమని, ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ద్వారా అందుబాటులో ఉన్న శిక్షణ కార్యక్రమాలను విద్యార్థులు వినియోగించుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి, ఏ పి ఎస్ ఎస్ డి సి రవితేజ సూచించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏకెవికె డిగ్రీ కాలేజ్, ఒంగోలు లో శనివారం నిర్వహించిన ఉద్యోగ మేళా విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో అతిథిగా హాజరైన ఏకెవికె కాలేజ్ అధ్యక్షులు నాగేశ్వరరావు మాట్లాడుతూ, యువతకు ప్రైవేట్ రంగ ఉపాధి అవకాశాలను కల్పించడంలో ప్రభుత్వ భరోసాతో మేలుకలుగుతుందని తెలిపారు. ఎంప్లాయ్మెంట్ ఆఫీసర్ రమాదేవి మాట్లాడుతూ, వివిధ రంగాల్లో ఉపాధి అవకాశాల గురించి వివరించారు. ఏకేవీకే డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ కే రామిరెడ్డి మాట్లాడుతూ, నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం ద్వారా మంచి ఉద్యోగాలను పొందవచ్చని సూచించారు. ఈ జాబ్ మేళాలో 34 కంపెనీలు హాజరు కాగా 515 మంది హాజరవ్వగా 329 మంది సెలెక్ట్ అయ్యారు. 34 మంది షార్ట్ లిస్ట్ అయ్యారు.

## శ్రీగిరిలో టీటీడీ డైరీలు క్యాలెండర్లకు విశేష స్పందన



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు నవంబర్ 22**
తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురించిన 2026 నూతన సంవత్సర డైరీలు, క్యాలెండర్ల విక్రయ కేంద్రాన్ని శనివారం ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ విభాగమైన శ్రీగిరి గోశాలలో ప్రారంభించారు. శ్రీ గిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి లతోపాటు శ్రీగిరి దేవస్థానం అర్చకులు వేద పండితులు సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ గిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి మాట్లాడుతూ టీటీడీ డైరీలు క్యాలెండర్లు తక్కువ సంఖ్యలో వచ్చినందున భక్తులకు ఒక్కొక్కరికి ఒక్కొక్క డైరీ క్యాలెండర్ మాత్రమే ఇవ్వడం జరుగుతుందని భక్తులు ఈ విషయంలో శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులతో సహకరించాలని కోరారు.

## లేబర్ కోడ్ ఉత్తర్వులను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

**- సి ఐ టి యు జిల్లా కార్యదర్శి రమేష్**

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు నవంబర్ 22**
కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసిన లేబర్ కోడ్ ఉత్తర్వులను ఉపసంహరించాలని కోరుతూ ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో బైపాస్ సెంటర్లో నిరసన తెలిపారు. లేబర్ కోడ్ ఉత్తర్వులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి యూనియన్ కార్యదర్శి ఎస్ డి హుస్సేన్ అధ్యక్షత వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులు కార్మిక సంఘాలు ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకిస్తున్న వారి ఆందోళనను పరిగణలోకి తీసుకోకుండా నోటిఫై ఉత్తర్వులను ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు. వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కే తిరుపతయ్య వెంకటేశ్వర్లు సిహెచ్ రామారావు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను చెత్తను తొలగించిన మోడీ వెంకటేశ్వర్లు





**దొనకొండ నవంబర్ 22 పెన్ పవర్**
మండల కేంద్రంలో స్థానిక ఎర్రబాలెంలో ఎర్రబాలెం ఎస్సీ కాలనీలో మరియు బాధాపురంలో మోడీ వెంకటేశ్వర్లు పలువురు నాయకుల ఆధ్వర్యంలో ఇటీవల కురిసిన వర్షాలకు చిల్లకంప విపరీతంగా పెరిగి దారులు మూసుకుపోవటంతో జంగిల్ క్లియర్ లో భాగంగా గత రెండు రోజులు నుంచి జెసిబి సహాయంతో ప్రజలకు సౌకర్యార్థం పిచ్చి కంప రోడ్ల కి ఇరువైపులా పేరుకుపోయినటువంటి చెత్తాచెదారం పిచ్చి మొక్కలు తొలగించి వారికి రహదారి క్లియర్ చేయడమైనది ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మోడీ వెంకటేశ్వర్లు ని అభినందనలతో హర్షం వ్యక్తపరిచారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం చలికాలం ప్రభావం వల్ల తెల్లవారుజామున మంచు కురుస్తున్న నేపథ్యంలో రోడ్లపై ప్రమాదాలు జరగవచ్చునని పలు జాగ్రత్తలు చెప్పుకొచ్చారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ మాజీ అధ్యక్షుడు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు మోడీ వెంకటేశ్వర్లు షేక్ ఫయాజ్ కుందుర్తి లక్ష్మణ్ గుడిమెట్ల బాలకోటయ్య బత్తుల వెంకటసుబ్బయ్య గుడిమెట్ల ఇస్సాకు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది

## 57 మంది దివ్యాంగులకు ఎల్ఎల్ఆర్ ఉత్తర్వులు





**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ నవంబర్ 22**
ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఎల్ ఎల్ ఆర్ కోసం దరఖాస్తు చేసుకున్న 57 మంది దివ్యాంగులకు రవాణా శాఖ తరపున టెస్టులు నిర్వహించి 57 మంది దివ్యాంగులకు డిటిసి ఆర్ సుశీల ఎల్ఎల్ఆర్ మంజూరు ఉత్తర్వులు అందజేశారు. చేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా వికలాంగుల శాఖ సహాయ సంచాలకులు సువార్త, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మీ సమస్య పరిష్కారం పట్ల సంతృప్తిగా ఉన్నారా!!

**- ఫిర్యాదు దారులకు నేరుగా ఫోన్ చేసి వివరం కనుక్కున్న డి ఆర్ ఓ ఓబులేసు**

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 22**
శనివారం సాయంత్రం కలెక్టరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా పలువురు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక దరఖాస్తుదారులకు స్వయంగా ఫోన్ చేసి సమస్య పరిష్కార విధానంను తెలుసుకోవడం జరిగింది. సమస్య పరిష్కారంలో సంతృప్తి చెందారా.. లేదా అన్న విషయాన్ని తెలుసుకోవడం తో పాటు సంబంధిత అధికారులతో కూడా మాట్లాడి ఏ విధంగా సమస్యను పరిష్కరించారన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ సంబంధిత ధరకాస్తుదారులు సంతృప్తి చెందారా లేదా అని ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా తెలుసుకోవడం జరుగుచున్నదన్నారు. అందులో భాగంగానే దరఖాస్తుదారులతో మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం తో పాటు వారి స్పందనను తెలుసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాధురి, కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్‌కు అయ్యప్ప భక్తుల ఆహ్వానం



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 22**
డిసెంబర్ 1వ తేదీన గిద్దలూరు పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో జరిగే విళక్కు మహోత్సవ కార్యక్రమం సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి కి ఆహ్వాన పత్రిక అందచేసిన ఆలయ కమిటీ సభ్యులు.

## పొలం తగాదా కేసుల్లోని మరో ఇద్దరు వ్యక్తులు అరెస్టు

**కొమరోలు మండలం గోనెపల్లి గ్రామంలో పొలం తగాదా విషయమై గతంలో ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణ.**




**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 22**
కొమరోలు మండలం గోనెపల్లి గ్రామంలో గతంలో పొలం తగాదా విషయమై ఇరువు వర్గాల మధ్య జరిగిన ఘర్షణ కేసులలోని నిందితులలో మరో ఇద్దరినీ శనివారం అరెస్టు చేశామని కొమరోలు ఎస్సై నాగరాజు తెలిపారు. గోనెపల్లి గ్రామంలో పొలం తగాదా విషయమై ఇరు వర్గాల రైతులు ఘర్షణ పడ్డారు. ఆ సందర్భంగా కర్రలు ,రాళ్ళు తదితర వాటితో దాడి చేసుకోవడంతో పలువురు గాయపడ్డారు. ఆ సందర్భంగా తమకు అందిన ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. ఆ కేసుల్లోని నిందితులలో గతంలో 9 మందిని అరెస్ట్ చేయగా, శనివారం పెద్దినేని శేఖర్, పెద్దినేని రమేష్ అనే మరో ఇరువురిని అరెస్టు చేసి గిద్దలూరు కోర్టులో హాజరు పరిచామని ఎస్ఐ నాగరాజు తెలిపారు.


## పక్కా గృహాల కు 30 లోగా యాప్‌లో పేర్లు నమోదు చేసుకోవాలి

**- పి. శ్రీనివాస ప్రసాద్, పిడి హౌసింగ్**

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు నవంబర్ 22**
గ్రామాల్లో పక్కా గృహాల మంజూరుకు గాను, లబ్ధిదారుల వివరాలను పీఎం ఏవై - ఆవాస్ ప్లస్ యాప్ ద్వారా తప్పనిసరిగా నమోదు చేయవలసి ఉంటుందని ప్రకాశం జిల్లా గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ పి శ్రీనివాస ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

జాబ్ కార్డు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ ఖాతా పాస్‌బుక్ దరఖాస్తు తో పాటు జతపరచాలన్నారు. పక్కా గృహాలు పొందవలసిన లబ్ధిదారులు, తమ సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ లేదా మండలంలోని అసిస్టెంట్ ఇంజనీర్ ను సంప్రదించాలని సూచించారు. లబ్ధిదారుల గృహం వద్దకే వెళ్లి ఫేస్ ఐడెంటిఫికేషన్ ద్వారా వారి వివరాలు యాప్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ నమోదు ప్రక్రియ 30 నవంబర్ 2025 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని తెలిపారు. కావున స్థలం ఉన్నవారు %--% స్థలం లేనివారు అందరూ కూడా ఈ యాప్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకుంటే, భవిష్యత్తులో స్థలం మంజూరు అయిన తర్వాత పక్కా గృహాలు అందజేయబడతాయని ఆయన పేర్కొన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో పక్కా గృహాలు పొందాలనుకునే ప్రతీ అర్హులైన కుటుంబం తప్పనిసరిగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా శ్రీనివాస ప్రసాద్ కోరారు.

# నాయకులు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండండి.





* రాష్ట్ర హెూంమంత్రి అనిత

**పాయకరావుపేట, పెన్ పవర్, నవంబర్ 23:**నక్కపల్లి హెూంమంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి అనిత ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నాయకులు సిద్ధంగా ఉండాలని మంత్రి అనిత స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలో నాయకులు ప్రజలకు మరింత చేరువగా ఉంటూ, వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని ఆమె సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ చేరేలా విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు.సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనేతలు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ దువ్వాడలో అక్షయ ఏరోస్పేస్ డ్రోన్ ఎక్సపో





**కూర్మన్నపాలెం :పెన్ పవర్ ,నవంబర్ 22** దువ్వాడ విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అటానమస్ లో విద్యార్థులకు డ్రోన్ సాంకేతికతలో తాజా పరిణామాలను పరిచయం చేయడానికి అక్షయా ఏరోస్పేస్ ఆధ్వర్యంలో డ్రోన్ ఎక్సపో నిర్వహించారు . ఈ కార్యక్రమంలో విద్యార్థులకు విద్యార్థులకు మానవరహిత ఏరియల్ వాహనాలు , ఆకాశ మ్యాపింగ్ విధానాలు, డ్రోన్ తయారీ, రక్షణ అనువర్తనాలు, ఏ ఐ ఆధారిత స్వయం-నిర్ధారిత ఎగరింపు సాంకేతికతలు వంటి తాజా అభివృద్ధులపై ప్రయోగాత్మ అనుభవాన్నికల్పించడం.ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం డ్రోన్ టెక్నాలజీలపై విద్యార్థుల్లో అవగాహన పెంచడం, పరిశ్రమ నైపుణ్యాలతో వారికి పరిచయం కల్పించడం, అలాగే ప్రాజెక్ట మరియు ఇంటర్న్షిప్ అవకాశాలపై వారికి స్పష్టమైన మార్గదర్శకతను అందించడం.ఈవెంట్‌ను నిర్వహించామని కళాశాల యాజమాన్యం తెలిపారు . కార్యక్రమం సమన్వయకర్తగా డా. కె.కె. దీపికా , రోహిణి కుమార్, డీన్ ఇండస్ట్రియల్ రిలేషన్స వ్యవహరించారు. విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ అటానమస్, అక్షయా ఏరోస్పేస్ మధ్య ఒక ముఖ్యమైన మెమోరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ కుదిరిందని .ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.జె.సుధకార్ మాట్లాడుతూ, సంస్థలో జరుగుతున్న డ్రోన్ ఎక్సపో చాలా విలువైన కార్యక్రమం. డ్రోన్ సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ సమయంలో, విద్యార్థులు , ఏరియల్ మ్యాపింగ్, డ్రోన్ తయారీ, రక్షణ అన్వయాలు, ఏ ఐ ఆధారిత స్వయంచాలిత సాంకేతికతల గురించి ప్రత్యక్ష అవగాహన పొందడం ఎంతో ఉపయోగకరం అని , విద్యార్థుల భవిష్యత్ కెరీర్‌కు దోహదపడే ఇంటర్న్‌షిప్ మరియు ప్రాజెక్ట అవకాశాలపై అవగాహన కల్పించినందుకు అక్షయ ఏరోస్పేస్ టీమ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. సుధాకార్ , రెక్టర్ డా. వి. మధుసూదనరావు , వివిధ విభాగాధిపతులు మరియు అధ్యాపకులు ఈ విలువైన, జ్ఞానవర్ధక కార్యక్రమాన్ని నిర్వహించినందుకు అక్షయా ఏరోస్పేస్ టీమ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థుల భవిష్యత్ అభ్యాసం మరియు కెరీర్ అభివృద్ధికి ఎంతో మేలు చేస్తుందని వారు పేర్కొన్నారు.

## గౌరీ పరమేశ్వరుల మహెూత్సవాల్లో పాల్గొన్న వైసిపి మళ్ళ విజయ ప్రసాద్





**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 22 :** పశ్చిమ నియోజకవర్గంలో శ్రీ గౌరీ పరమేశ్వరుల మహెూత్సవాలు భక్తి శ్రద్ధల నడుమ వైభవంగా కొనసాగుతున్నాయి. మహెూత్సవాల కార్యక్రమాల్లో భాగంగా మాజీ శాసనసభ్యులు, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త మళ్ళ విజయ ప్రసాద్ ఈ రోజు దేవాలయానికి విచ్చేసి దర్శించుకున్నారు. దేవస్థాన పురోహితుల సన్నిధిలో ఆయన పార్వతీ%-%పరమేశ్వరులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. కార్యక్రమం అనంతరం మాట్లాడిన మళ్ళ విజయ ప్రసాద్, గౌరీ పరమేశ్వరుల ఆశీర్వాదంతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అభ్యున్నతితో ఉండాలని కోరుకున్నారు. మహెూత్సవాలను ఎంతో భక్తి భావంతో నిర్వహిస్తున్న దేవస్థాన కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా మహెూత్సవాలు ప్రాంగణంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని, దర్శనాలు, ప్రత్యేక పూజలతో ప్రాంతం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. అన్ని వర్గాల ప్రజలు చేరి మహెూత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సహకరిస్తుండటం ప్రశంసనీయమని నిర్వాహకులు తెలిపారు.

# కూటమి పాలనలో శాంతిభద్రతలు ధ్వంసం

* ఏపీ పోలీసింగ్ దేశంలో అట్టడుగు స్థాయికి
* పోలీస్ వ్యవస్థను రాజకీయ ఆయుధంగా మార్చారని ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ఫైర్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 22 :**ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతలు పూర్తిగా నశించా యని, పోలీస్ వ్యవస్థను అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా "రెడ్ బుక్ రాజ్యాంగం ప్రకారం నడు పుతున్నారని వైయస్సార్సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి తీవ్ర స్థాయిలో విమర్శించారు. విశాఖపట్నం వైయస్సార్సీపీ కార్యాలయంలో ఆమె మీడియా తో మాట్లాడారు.కేంద్ర హెూంశాఖ విడుదల చేసిన తాజా నివేదికలో ఏపీ పోలీస్ శాఖ దేశంలోనే చివరి స్థానం 36వ స్థానంలో నిలవడం, కూటమి పాలన వైఫల్యానికి స్పష్టమైన నిదర్శనమని ఆమె అన్నారు.కూటమి పాలనలో శాంతిభద్రతల పతనం

వరుదు కల్యాణి విమర్శల్లో ముఖ్యాంశాలు:

ఏపీ పోలీసింగ్ మొత్తం కూలిపోయి మహిళలకే కాదు ఏ వర్గానికీ రక్షణ లేని పరిస్థితి.కొత్తగా అమల్లోకి వచ్చిన బీఎన్ఎస్ చట్టాల అమల్లో రాష్ట్రం సంపూర్ణ వైఫల్యం.100 పాయింట్లలో కేవలం 16.70 పాయింట్లు మాత్రమే సాధించ డం దారుణమని వ్యాఖ్య.సాంకేతిక వినియోగం, సమన్వయం, ఆపరేషన్ ఎఫిషియన్సీ, పాలనా సంస్కరణల్లో కూడా ఏపీ అట్టడుగున.

"పోలీసింగ్ ఏం పనిచేయాలో మానేసి, రాజకీయ ప్రత్యర్థులను టార్గెట్ చేయడానికి మాత్రమే వాడుతున్నారు" అని ఆమె ఆరోపించారు.

జగన్ హయాంలో గౌరవం, ఇప్పుడు నిరాశ

జగన్ ప్రభుత్వం కాలంలో ఏపీ పోలీసులు దేశంలో అత్యుత్తమంగా నిలిచారని ఆమె గుర్తుచేశారు.ఏడాదిలో 85 జాతీయ అవార్డులు

దిశా యాప్ ద్వారా 1.30 కోట్ల మంది మహిళ లకు రక్షణ,దిశా పోలీసులు, స్పెషల్ డిసిపీలు నియామకం,శాంతిభద్రతలపై నెలవారీ సమీక్షలు,ఇప్పుడున్న పరిస్థితుల్లో పోలీసులు తలెత్తుకోలేని స్థితిలో ఉన్నారని వ్యాఖ్యానిం చారు.రక్షకుల్ని భక్షకులుగా మార్చింది కూటమి పాలన వరుదు కల్యాణి ఆరోపణలు మరింత ఘాటుగా మారాయి:

ఐపీఎస్ అధికారులపై అక్రమ కేసులు

ప్రతిపక్ష నాయకులు, నిజాయితీ పోలీసులపై వేధింపులు,టీడీపీ నేతల దుర్వినియోగంపై చర్యలు లేకపోవడం,స్పీకర్ నుండి ఎమ్మెల్యేల వరకూ పోలీసులపై అవమానకర వ్యాఖ్యలు ఏ చర్యా లేదు,పోలీస్ దుస్తుల వారసత్వమైన త్రీ-లయన్ చిహ్నాన్ని మూడు పార్టీలకు "తొత్తుల చిహ్నంగా" మార్చారని తీవ్ర విమర్శ చేశారు.

మహిళలు, చిన్నారుల రక్షణలో ఘోర వైఫల్యం

మహిళలపై నేరాలు నియంత్రణలో పూర్తిగా ఫెయిల్,చిన్నారులపై లైంగిక దాడుల కేసుల్లో దేశవ్యాప్తంగా విమర్శలు,మద్యం, బెల్టుషాపు లు, డ్రగ్స్, గంజాయి నియంత్రణలో పతనం

ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ కేసుల్లో పెరుగుదల

ఇదంతా మంచి పాలనా? ఇది పూర్తిగా ప్రజలను ముంచే పాలన మాత్రమే అని ఆమె ధ్వజమె త్తారు.హెూంమంత్రి, ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ హెూంశాఖ పనితీరుకు కేం ద్రం ఇచ్చిన ఫెయిల్యూర్ రిపోర్ట్ కార్డు ముందు నైతిక విలువలు ఉంటే:



సీఎం చంద్రబాబు,హెూంమంత్రి అనిత,తక్షణమే రాజీనామా చేయాలని కళ్యాణి డిమాండ్ చేశారు.కోర్టు విజువల్స్ ట్రోలింగ్ కూటమి దిగజా రుడు రాజకీయాల పరాకాష్ట వైయస్ జగన్ కోర్టుకు హాజరైన సందర్భంలో కోర్టు లోపలి విజువల్స్‌ను బహిర్గతం చేయడం చట్టపరంగా దారుణమని ఆమె అన్నారు.తమపై ఉన్న అవినీతి కేసులను మరుగుపరచడానికే ఇలాం టి పద్ధతులు అవలంబిస్తున్నారని ఆరోపించా రు,ప్రజల రక్షణకే పోలీసులు రాజకీయాలకు కాదు ప్రజలు కట్టిన పన్నులపై విలాసాలు చేస్తున్న కూటమి నేతలు ప్రజల రక్షణలో విఫల మయ్యారని విమర్శిస్తూ:ఇప్పటికైనా అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం పాలించండి. మహిళలు, చిన్నారుల రక్షణకు పోలీసులను ఉపయోగించండి. – వరుదు కల్యాణి

# మెడికల్ కళాశాలల ప్రైవేటికరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ

* ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులచే సంతకల సేకరణ కార్యక్రమం.
* వైసిపి మండల నాయకులు కిల్లో పిత్ బాస్, సోనియా తిరుపతి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 22.** మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థుల చేత సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించినట్లు వైసీపీ మండల నాయకులు కిల్లో పిత్ భాస్, సోనియా తిరుపతిరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు శనివారం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేస్తూ పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తుందని, తక్షణమే ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ చేస్తే వైద్య విద్య ఏవిధంగా పేదలకు దూరమవుతుందో కళాశాల విద్యార్థిని విద్యార్థులకు వివరించమన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కొరకు పనిచేయాలని, ప్రైవేటీకరణను విరమించుకోకపోతే వైసిపి తరపున పోరాటం ఉదృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు సూర్పొండి గోపాల్, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బినామీ టెంట్ హౌస్ ల రాజ్యం.



**అరకులోయ పెన్ పవర్ 21** :అరకులోయలో మినమిల టెంట్ హౌస్ లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయని, పెసా తీర్మానం లేకుండా, పర్యావరణానికి విరుద్ధంగా గిరిజన గ్రామాలను ఆనుకొని అనుమతి లేని అక్రమ టెంట్ హౌస్ లు బినామి దారులు నిర్మిస్తున్నారని స్థానిక గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక అండదండలతో పంచాయతీ అధికారుల సహకారంతో అక్రమ టెంట్ హౌస్ లను నిర్మిస్తున్నారని ప్రభుత్వం ఆదాయానికి బినామీదారులు గండి కొడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పచ్చని పల్లెటూర్ల గ్రామాలను అనుకొని పర్యావరణానికి విరుద్ధంగా నిర్మిస్తున్నారని, బినామీ వ్యాపారస్తులు పచ్చని పంట పొలాలు నాశనం చేస్తున్నారని, పచ్చని చెట్లు ధ్వంసం చేస్తున్నారని పర్యావరణానికి విరుద్ధంగా విపరీతమైన ప్లాస్టిక్ సృష్టిస్తున్నారని, టెంట్ హౌస్ లలో బహిరంగ మలావిసర్జన చేస్తూ పర్యావరణానికి ముప్పు వాటిల్లే విధంగా టెంట్ హౌస్ లు నిర్మిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం అనుమతి లేని ప్రదేశాల్లో టెంట్ హౌస్ లు నిర్మించడం వల్ల పర్యాటకుల ముసుగులో అసాంఘిక కార్యక్రమాలు పాల్పడే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. అమాయక గిరిజన గ్రామాల సమీపంలో లాడ్జిలు రెస్టారెంట్లు టెంట్ హౌస్ లు నిర్మించి ప్లాస్టిక్ ఫాల్తిన్ సంచులు అధికంగా ఉత్పత్తి చేస్తూ పర్యావరణానికి ముప్పు కలిగిస్తున్నారని పలువురు పర్యావరణ ప్రేమికులు విచారం వ్యక్తం చేస్తున్నారు.ఉదాహరణకు. అరకులోయ మండలం మాడగడ గ్రామపంచాయతీ బోసుబిడ్డ గ్రామం సమీపంలో పచ్చని పంట పొలాల మధ్యలో ప్రభుత్వ అనుమతి లేకుండా బినామీదారులు అక్రమ టెంట్ హౌస్ లు నిర్మాణం చేపడుతున్నారని, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని, అమాయక గిరిజన గ్రామాల సమీపంలో పెద్దపెద్ద హెూటల్ రిసార్ట్ లాడ్జిలు టెంట్ హౌస్ లకు ప్రభుత్వ అధికారులు అనుమతులు ఎలా మంజూరు చేస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. గిరిజన గ్రామాల సమీపంలో పచ్చని పంట పొలాల మధ్యలో పర్యావరణానికి విరుద్ధంగా బినామీ దారులు టెంట్ హౌస్ లు పర్యావరణానికి హాని కలిగిస్తున్నారని, అనుమతి లేని టెంట్ హౌస్ ల వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుందని పలువురు స్థానిక గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణానికి హాని కలిగిస్తూ సారవంతమైన భూమినీ ప్లాస్టిక్ పాలిథిన్ కవర్లను హానికలిగిస్తున్నారని, ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూన్న టెంట్ హౌస్ నిర్మాణం పనులు తక్షణమే నిలుదల చెయ్యాలని పర్యావరణ ప్రేమికులతో సహా స్థానిక గిరిజనులు విజ్ఞప్తి చేశారు. నిర్మాణం పనులు ఆపకపోతే జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు, జిల్లా రెవెన్యూ శాఖ, జిల్లా పంచాయతీ అధికారులకు పిర్యాదు చేస్తామని, కోర్టులు సైతం ఆశ్రయిస్తామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

వివరణ. అరకులోయ రెవెన్యూ అధికారులకు చరవాణిలో వివరణ కోరగా అనుమతి పత్రం మంజూరు చేశామని వారు తెలిపారు.

మడగడ గ్రామపంచాయతీ అధికారులకు చరవాణిలో వివరణ కోరగా స్పందించలేదు.

## మాజీ మంత్రి గుడివాడ గురునాథ్ రావు వర్ధంతి

నివాళులర్పించిన వైఎస్ఆర్సీపీ నేతలు



**విశాఖ దక్షిణం పెన్ పవర్, నవంబర్ 22** :మాజీ మంత్రివర్యులు స్వర్గీయ గుడివాడ గురునాథ్ రావు 24 వ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ వైఎస్ఆ ర్సీపీ నాయకులు ఘనంగా నివాళు లు అర్పిం చారు. విశాఖ జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు కె కె రాజు గారు గురునాథ్ రావు విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా జిల్లాలో ప్రజాసేవకు గురునాథ్ రావు గారి చేసిన కృషిని ఆయన స్మరించుకు న్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్న జానకి రామ్, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు బోని శివ రామకృష్ణ, మెరుగు గణేష్, సీనియర్ నాయకులు బంగారు భవాని శంకర్, లక్ష్మణరా వు, పద్మ శేఖర్, బి. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నాయకులు గురునాథ్ రావు ప్రజా సేవా పట్ల అంకితభావాన్ని కొనియాడుతూ ఆయన అడు గుజాడల్లో నడుస్తామని తెలిపారు.

# ఒంగోలు తాలూకా ఎన్జీవో సంఘ ఎన్నికలు ఏకగ్రీవం

## – అధ్యక్ష, కార్యదర్శులుగా కొత్తపల్లి మంజేష్.. మగ్దుమ్ షరీఫ్ – నూతన కార్యవర్గానికి ఎన్జీవో జిల్లా కార్యవర్గం అభినందనలు












**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ నవంబర్ 22**

ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఒంగోలు తాలూకా యూనిట్ ఎన్నికలు శనివారం ఏకగ్రీవంగా జరిగాయి ఈ ఎన్నికలకు కే శివకుమార్ ఎన్నికల అధికారిగా విధులు నిర్వహించారు ఒక్కొక్క పోస్ట్ కి ఒక్కొక్క అభ్యర్థి మాత్రమే నామినేషన్ దాఖలు చేయగా ఎన్నికల అధికారి ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్లు ప్రకటించారు నూతనంగా ఎన్నికైన ఒంగోలు తాలూకా ఎన్జీవో సంఘం కార్యవర్గానికి ప్రకాశం జిల్లా ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కె. శరత్ బాబు, ఆర్.సి.హెచ్. కృష్ణారెడ్డి తోపాటు పలువురు నాయకులు అభినందనలు తెలియజేశారు. ఐకమత్యంగా ఉద్యోగుల హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం ఐకమత్యంగా పోరాటాలు సాగించి సాధించాలని పేర్కొన్నారు.

**ఒంగోలు తాలూకా ఎన్జీవో సంఘం నూతన కార్యవర్గం**

అధ్యక్షులు కొత్తపల్లి మంజేష్, కార్యదర్శి షేక్ మగ్దూం షరీఫ్, కోశాధికారి పాతూరి శ్రీనివాసులు, సహధ్యక్షులు పి. వీరయ్య, ఉపాధ్యక్షులు డాక్టర్ కె. వెంకటేశ్వరరావు, కే ప్రభాకర్ వర్మ, డి. అంకబాబు, బి. రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు మహిళా ఎస్ నారాయణమ్మ, కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరీముల్లా, సంయుక్త కార్యదర్శి (మహిళ) ఆర్ వందనా శామ్యూల్, సంయుక్త కార్యదర్శులు పి. రవికుమార్, ఎం. శ్రీనివాసులు, షేక్ జిలాని, పి వెంకటేశ్వర్లు, జి. లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా కే రత్నాకర్ బాబు, వై. శివప్రసాద్, బి.షాలోమ్ రాజు, జి.సాయికృష్ణ యాదవ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం లో స్టాఫ్ నర్సెస్ అసోసియేషన్ అధ్యక్షురాలు యం ఉదయలక్ష్మి, ట్రెజరీ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు కె. కృష్ణ, జిల్లా పరిషత్ ఉద్యోగుల సంఘ నాయకులు శ్రీనివాస కుమార్, వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల సంఘ నాయకులు యం. శేషు బాబు, సహకార ఉద్యోగుల సంఘ అధ్యక్షులు వేణు, సురేంద్ర, విద్యా శాఖ ఉద్యోగుల సంఘ నాయకులు బి.పద్మకుమారి, సంక్షేమ శాఖ ఉద్యోగుల సంఘ నాయకులు పి మధుసూదన రెడ్డి, నీటి పారుదల శాఖ ఉద్యోగుల సంఘ నాయకులు జి.జె ప్రసాద్, పే అండ్ అకౌంట్స్ ఉద్యోగుల సంఘ నాయకులు కె.శ్రీనివాస రావు, ప్లానింగ్ డిపార్ట్మెంట్ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు పి వి రమణా రెడ్డి, ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉద్యోగుల సంఘ నాయకులు జె. రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలకు మెగా రుణమేల యూనిట్లు పంపిణీ





**టంగుటూరు పెన్ పవర్ నవంబర్ 22**

ప్రకాశం జిల్లా కొండపిలో వెలుగు డిఆర్. డి ఎ ఆధ్వర్యంలో కొండపి, మర్రిపూడి, జరుగుమల్లి మండలాల డ్వాక్రా మహిళలకురూ24 కోట్ల 15 లక్షల చెక్కులు, రుణమేలా యూనిట్లు పంపిణీ చేసిన మంత్రి స్వామి మారిటైం బోర్డు చైర్మన్ సత్య. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావ లంబనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళలని పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని, మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం శిక్షణా కార్యక్రమాలు, రుణాలు, సంక్షేమ పథకాలు అందిస్తుంది, సబ్సిడీతో మహిళలకు ఈ ఆటోలు ఇచ్చామని, దీపం , స్త్రీశక్తి, తల్లికి వందనం వంటి సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నామని, రాజకీయాలకు అతీతంగా అర్హులైన శాఖ మహిళలందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని మంత్రి డా. డొల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, చైర్మన్ దామచర్ల సత్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ వెలుగు అధికారులు, మూడు మండలాల డ్వాక్రా సంఘాల మహిళలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మాలధారణ స్వాములకు బిక్ష వసతి కల్పించిన రవికుమార్



**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 22**

సి ఎస్ పురం మండల కేంద్రంలోని పామూరు రహదారిలో గల అయ్యప్ప స్వామి పీఠంలో శనివారం మాల ధారణ స్వాములకు బిక్ష వసతి కల్పించారు. ఈ కార్యక్రమాన్ని పట్టణానికి చెందిన పత్తిపాటి రంగాచారి, నాగేశ్వరమ్మ దంపతుల కుమారుడు రవికుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాలధారణ స్వాములు రంగాచారి కుటుంబ సభ్యులను అయ్యప్ప స్వామి పీఠం నందు శేష వస్త్రాలతో సత్కరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు వడ్లమాని నారాయణచారి, రంగాచారి కుటుంబ సభ్యులు, మాలధారణ స్వాములు, భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం



**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 22**

కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి కార్యాలయంలో ఈరోజు రహదారి భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టీవీయన్ లక్ష్మీ మాట్లాడుతూ రహదారి భద్రత అనేది ప్రతి పౌరుడు యొక్క ముఖ్యమైన బాధ్యత అని రహదారి భద్రత నియమాలను తూచా తప్పకుండా పాటించిన యడల ఎటువంటి ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని తెలియజేశారు. ముఖ్యంగా బైక్ నడిపే వాళ్ళు ఓవర్ స్పీడ్ చేయవద్దని డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉన్న తర్వాతే వాహనములను నడుపవలెనని, ప్రతి ఒక్క డ్రైవర్ సోదరుడు మీరు డ్రైవింగ్ కి వెళ్ళేటప్పుడు గాని డ్రైవింగ్ చేస్తున్నప్పుడు గాని మీరు మీ యొక్క కుటుంబాన్ని గుర్తు చేసుకోండి అని అదేవిధంగా మీ యొక్క డ్రైవింగ్ డాష్ బోర్డు నందు మీ ఫ్యామిలీ ఫోటో పెట్టుకోండి అందిచూసినప్పుడన్న మీరు జాగ్రత్తగా డ్రైవ్ చెయ్యగలరు అని తెలియచేశారు. అదేవిధంగా ఇటీవల కందుకూరు నియోజకవర్గ పరిధిలో రోడ్డు ప్రమాదములలో ఎక్కువ శాతం ఓవర్ స్పీడ్ వల్ల యువత ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని తెలియచేశారు. రోడ్డు భద్రత అంటే ప్రమాదాలను నివారించడం మరియు రహదారి వినియోగదారులను సురక్షితంగా ఉంచడం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కందుకూరు ఎంవిఐ జె అనిల్ కుమార్, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# గంగాదేవిపల్లిలో గ్రామ సభ నిర్వహణ

**దొనకొండ నవంబర్ 22 పెన్ పవర్**



మండలంలోని గంగాదేవిపల్లి పంచాయతీ పరిధిలో ని గంగాదేవిపల్లి, గుడిపాడు,దొండపాడు గ్రామాల ప్రజల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి తిరుమల నారాయణ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో దొండపాడు గుడిపాడు గ్రామ ప్రజలు మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెద్దగా ఉన్న పంచాయతీలను రెండుగా విభజించుకునే అవకాశం కల్పించినందున దొండపాడు గుడిపాడు గ్రామాలను కలిపి ఒక పంచాయతీగా చేయాలని కోరారు, అదేవిధంగా గంగాదేవి పల్లి పంచాయతీకి గుడిపాడు రెండు కిలోమీటర్ల పైనే ఉందని 40 సంవత్సరాల క్రితం పంచాయతీ అనేది గుడిపాడు పేరు మీద ఉందని కానీ గంగాదేవి పల్లి వాళ్లు పంచాయతీ ఆఫీస్ ను వాళ్ళ ఊరిలో రాత్రికి రాత్రి కట్టుకోవడం జరిగిందని ఇకనైనా విడిపోయేందుకు మాకు అవకాశం కల్పించాలని గుడిపాడు ప్రజలు వాపోయారు, అదేవిధంగా దొండపాడు ప్రజలు గంగాదేవి పల్లి కి రావాలంటే పెద్దన పాలెం మీదుగా చిన్న గుడిపాడు పెద్దగుడిపాడుల మీదుగా రావాలని ఈ దూరం 15 కిలోమీటర్ల పైనే ఉంటుందని సచివాలయం కు రావాలన్నా, రేషన్ బియ్యం కోసం రావాలన్నా రాను పోను 30 కిలోమీటర్ల పైనే అవుతుందని, గుడిపాడు దొండపాడు గ్రామ ప్రజలు ముక్తా కంఠం తో చేతులెత్తి గుడిపాడు పంచాయతీ కావాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు, అనంతరం గ్రామ ఉపసర్పంచ్ ఆంజనేయ రెడ్డి మాట్లాడుతూ గంగాదేవి పల్లి పంచాయతీగా ఉన్నప్పటికీ రెవెన్యూ విలేజ్ అనేది గుడిపాడు పేరు మీద గానే ఉందని రేపటి రోజున గుడిపాడు పంచాయతీగా ఏర్పడితే రెవిన్యూ విలేజ్ కూడా అలానే గుడిపాడుగా ఉండటం వల్ల , గంగాదేవి పల్లికి సంబంధించినటువంటి పంచాయతీకి ఇటువంటి ఇబ్బందులు కలగకుండా భౌగోళికంగా పంచాయతీని రెండుగా చేసేటప్పుడు గంగాదేవి పల్లి గ్రామానికి సంబంధించినటువంటి భూములను గుడిపాడు రెవెన్యూ పరిధిలో కాకుండా గంగాదేవి పల్లి గ్రామ పరిధిలోకి వచ్చే విధంగా చేయాలని, గంగాదేవిపల్లికి చెందిన 60కి పైగా ఓట్లు గుడిపాడు బూత్ లో ఉన్నాయని వాటిని కూడా మార్చాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుమల నారాయణ, గ్రామ రెవెన్యూ అధికారి తాళ్ల శివ కోటేశ్వరరావు, విలేజ్ సర్వేయర్ మధు కొండ శీను, వార్డు సభ్యులు, గంగాదేవి పల్లి, గుడిపాడు దొండపాడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# అమరావతి వైభవం .. ఆంధ్రుల ప్రాభవం

## – జాతీయ కవి సమ్మేళనంలో నెమ్మాని

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ నవంబర్ 22**

ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం, ఆంధ్ర ప్రదేశ్ సృజనాత్మక సాంస్కృతిక సమితి, మల్లెతీగ సాహిత్య సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరిగే జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు శనివారం విజయవాడ, తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఘనంగా ప్రారంభమైనాయి. ఇందులో అనేకమంది కవులు కళాకారులు ,రచయితలు పాల్గొంటున్నారు. కార్యక్రమ పరంపరలో భాగంగా జరిగిన కవి సమ్మేళనంలో ఒంగోలుకు చెందిన ప్రముఖ కవి నెమ్మాని సీతారామమూర్తి పాల్గొని తాను రచించిన అమరావతి గీతాన్ని ఆలపించారు. ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖ అభివృద్ధికి అమరావతి ఎంతగానో తోడ్పాటు ఇస్తుందన్నారు. రాజధాని నగరం అద్భుతంగా రూపుదిద్దుకుంటేనే, ఆంధ్ర జాతికి ఖ్యాతి ఉంటుందన్నారు. అమరావతి ప్రాంత ప్రాచీన చరిత్ర, వైభవాలను ఆయన తన కవితలోవినిపించారు. ఆవృత్తంలో పాల్గొన్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ ఆధ్వర్యంలో, జరుగుతున్న ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కన్వీనర్ కలిమి శ్రీ, సాహిత్య వేత్తలు శ్రీరామ కవచం సాగర్, తదితరులు ఆయనను ఘనంగా సత్కరించారు.




# లేబర్ కోడ్ల అమలు శ్రామిక వర్గాలకు శాపం




**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 22**

కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్లు శ్రామిక వర్గాలకు శాపంగా మారనున్నదని సిఐటియు సీనియర్ నాయకులు సన్నపురెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ల అమలు కోసం మోడీ ప్రభుత్వం శుక్రవారం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంపై సిఐటియు ఆధ్వర్యంలో శనివారం స్థానిక బస్టాండ్ సెంటర్ లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా నాలుగు లేబర్ కోడ్ల అమలు జీవో కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ సర్కార్ అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్లు కోట్లాదిమంది కార్మికుల కుటుంబాలను చీకటి పాలు చేయనున్నదన్నారు. ఈ చీకటి చట్టాల అమలు బడా పెట్టుబడిదారీ వర్గాలకు వరం లాంటిదని, కార్మిక వర్గానికి శాపం వంటిదని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ఇప్పటివరకు ఉన్న 29 లేబర్ చట్టాలు కల్పిస్తున్న సౌకర్యాలు, హక్కులను చట్ట విరుద్ధంగా కాలరాసే దశ నుంచి చట్టబద్ధంగా కాలరాసే దశకు మలుపు తిరిగే చీకటి పరిణామమిదని ఆయన అన్నారు. లేబర్ కోడ్ల అమలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన శుక్రవారం దేశ, విదేశీ కార్పొరేట్ వర్గాలకు శుభ శుక్రవారం (గుడ్ ఫ్రైడే) కాగా కార్మిక శ్రామిక వర్గాలకు చీకటి శుక్రవారం (బ్లాక్ ఫ్రైడే) గా ఆయన అభివర్ణించారు. ఈ కార్మిక వ్యతిరేక చర్యను ప్రతి ఒక్కరూ ఖండించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఊసా రాజ్యలక్ష్మి, నాయకులు బక్క ఏసురత్నం, బి జాకబ్, పి కొండలరావు, పి నర్సింహులు, ఎం రామయ్య తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# మల్కాపురంలో మెగా జాబ్ మేళా విజయవంతం

319 మంది యువతకు ఉపాధి అవకాశాలు



**ములగాడ, పెన్ పవర్, నవంబర్ 22** :విశాఖ పశ్చిమ నియోజకవర్గంలోని పారిశ్రామిక ప్రాంతం మల్కాపురం మరిడిమాంబ కళ్యాణ మండపంలో, ఎమ్మెల్యే గణబాబు ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నిర్వహించిన మెగా జాబ్ మేళా విశేష స్పందనతో విజయవం తంగా ముగిసింది.

ఈ కార్యక్రమానికి భారీగా హాజరైన నిరుద్యోగ యువతి,యువకుల్లో సుమారు 319 మందికి తక్షణ ఉపాధి అవకాశాలు లభించడం ఈ మేళా ప్రత్యేకతగా నిలిచింది.ఇలాంటి జనహిత కార్యక్రమాన్ని అత్యుత్తమంగా నిర్వహించి, ప్రాం తీయ యువతకు ఉద్యోగావకాశాలు అందించి నందుకు ఎమ్మెల్యే గణబాబుకి అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు బిజెపి నాయకులు విశాఖ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కలిదిండి బద్రీనా థ్, సోమద సురేష్, జ్ఞానేశ్వర్, సంతోష్ తదితరులు.


ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ఉద్యోగార్ధులు పాల్గొన్నారు.

## ఏడు వారాల వెంకన్న సన్నిధిలో ఉరుమెత్తిన భక్తి సందడి

గోవింద నామ స్వరాలతో మారుమోగిన ఆలయ ప్రాంగణం







**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్22**:కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి క్షేత్రంలో శనివారం భక్తుల రద్దీ తారాస్థాయికి చేరుకుంది. తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల నుండి కూడా వేలాది గా భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి స్వామివారి నిలువెత్తు దర్శనం చేసుకున్నారు. ఏడు వారాల నోముతో వచ్చే భక్తుల ప్రవాహం ఉదయం నుంచే కొనసాగి ఆలయ పరిసర ప్రాంతమంతా భక్తుల నినాదాలతో కిక్కిరిసిపోయింది.వేకువ జామున ఆలయం ఘోషాలతో మేల్కొలపబడగా, స్వామివారికి సుప్రభాత సేవ, అలంకరణోత్సవం, ఐశ్వర్య లక్ష్మి హోమం వైభవంగా నిర్వహించారు. మొదటి హారతి దర్శించుకోవడం దైవసాక్షిగా భావిస్తూ వేలాది మంది భక్తులు దీర్ఘ క్యూలైన్లలో సహనంగా నిలిచారు. స్వామివారి తొలి దర్శనం పొందేందుకు భక్తులు తెల్లవారుజామునే చేరుకోవడం విశేషం.ఆలయ ఆవరణలో ఏడు వారాల నోము నోసుకొనే భక్తులు ఏడు ప్రదక్షిణాలు చేసి, నెయ్యి దీపాలు వెలిగిస్తూ, ఓం నమో వెంకటేశాయ ౹ గోవింద గోవింద నినాదాలతో గర్భగుడి వరకు మారుమ్రోగాయి. ఈ సందర్భంగా ఆలయం మాడ వీధులు, ప్రక్క వీధులు భక్తులతో నిండిపోయాయి. క్రమశిక్షణతో ముందుకు సాగుతున్న భక్తులకు వాలంటీర్లు సహకరించారు.



భక్తుల సౌకర్యార్థం తాగునీరు, పార్కింగ్, మెడికల్, అత్యవసర సేవలు, శానిటేషన్ సిబ్బంది నియామకం వంటి విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు ఆలయ ఉప కమిషనర్ నల్ల సూర్య చక్రధర్ రావు తెలిపారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీసు శాఖ అదనపు బందోబస్తు ఏర్పాటు చేసింది. ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక మార్గాలు అమలులోకి తెచ్చారు. ఆర్టీసీ ప్రత్యేక బస్సులు కూడా నడపడం వల్ల భక్తులకు రాకపోకలు సులభంగా జరిగాయి.స్వామివారి దర్శనం అనంతరం ఆలయ సన్నిధిలో ఏర్పాటు చేసిన అన్నప్రసాదం భక్తులకు పెద్ద ఆకర్షణగా నిలిచింది. భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రసాదాన్ని స్వీకరించి తీరప్రాంతం విడిచి వెళ్ళారు. భక్తులెవరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సేవలు సజావుగా సాగాయని ఆలయ అధికారులు వెల్లడించారు.

## క్రమశిక్షణతో విద్య నేర్వండి, జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోండి.





ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత.

**ఏలేశ్వరం, పెన్ పవర్, నవంబర్ 22:** క్రమశిక్షణ నేర్చుకుంటే మీ జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి సునీత అన్నారు. స్థానిక డిగ్రీ కాలేజీ విద్యార్థులు సాయిబాబా మెట్టపై ఫ్రెషర్స్ డే ను శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. సాయిబాబా మెట్ట ప్రాంతంలో ప్రకృతి ఒడిలో అధ్యాపకుల పర్యవేక్షణలో విద్యార్థినీ విద్యార్థులు ఆనందోత్సాహాల మధ్య ఫ్రెషర్స్ డే ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. డి . సునీత విద్యార్డులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో చదివే విద్యార్డులకు అన్ని విధాల వారికి అవసరమైన విద్యా బోధనకు సంబందించిన వనరులు ఉన్నాయని ఇంకా ప్రభుత్వం నుండి పిఎం ఉషా లో భాగంగా బెంచ్ లు, టేబుళు ప్రయోగ శాల పరికరాలు వస్తున్నాయని వీటిని సవ్యంగా ఉపయోగించుకొని క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థితికి చేరాలని కోరారు. దీనిలో భాగంగా సంప్రదాయ బద్ధంగా వనభోజనాలు ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ కు దూరంగా ఉండాలనే ఉద్దేశ్యంతో అరిటాకులలో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. అనంతరం విద్యార్డులు ఆటపాటలతో చల్లని ప్రకృతిలో చాలా ఉల్లాశంగా గడిపారు. విద్యార్డులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే డిగ్రీ లో ప్రవేశం పొంది ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్డులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ, అధ్యాపకులు కె. సురేశ్, వి. రామారావు, శ్రీ లక్ష్మి, వీరభద్ర రావు, డా. బంగార్రాజు, సతీశ్, కుమారి మేరీ రోజలీనా, రాజేష్ అధ్యాపకేతర సిబ్బంది సత్యనారాయణ , ధర్మ రాజు , దివ్య,రామలక్ష్మి కమల, కళావతి , విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మోతుగూడెం ఎస్సై సాదిక్



**చింతూరు పెన్ పవర్ నవంబర్ 22:** మోతుగూడెం గ్రామంలో నక్సలైట్స్ బంద్ కారణంగా బస్సులు నిలిచిపోవడంతో మంగంపాడు గ్రామానికి చెందిన ఒక గిరిజన కుటుంబం అక్కడే చిక్కుకుపోయింది. నెలల పిల్లలు ఉన్న ఆ కుటుంబం ఇబ్బందులను గమనించిన మోతుగూడెం పోలీస్ స్టేషన్ ఎస్సై ఎస్ కే సాదిక్ మానవత్వం చాటుకుంటూ వారికి సహాయం చేశారు. పసికందుకు పాలు, పెద్దలకు భోజనం ఏర్పాటు చేసిన ఎస్సై, చలితో ఇబ్బంది పడుతుండటాన్ని గుర్తించి దుప్పట్లు కూడా అందజేశారు. అకస్మాత్తుగా ఏర్పడిన పరిస్థితుల్లో తక్షణమే స్పందించిన ఎస్సై సాదిక్ చేసిన ఈ సేవా కార్యక్రమాన్ని స్థానికులు మెచ్చుకుంటున్నారు.

## ఘనంగా సత్యసాయి పుట్టినరోజు వేడుకలు





**అంబాజీపేట, పెన్ పవర్, నవంబర్ 22:**భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి 100 జన్మదినోత్సవం పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహించారు.

శ్రీ సత్య సాయి సేవా సంస్థలు అంబాజీపేట వారి ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలు నాగమల్లి చెట్టు, నాగబత్తులవారి పాలెం,పండువారిపేట లోగల 160 మంది విద్యార్థులు 20 మంది ఉపాధ్యాయులు మరియు సిబ్బంది 10 మంది అంగన్వాడీ పిల్లలకు మిఠాయిలు బిస్కెట్ ప్యాకెట్లు పెన్, పెన్సిల్, స్కేల్ కూడిన కిట్స్ పంచిపెట్టడం జరిగింది. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి 100 జన్మదినోత్సవం పురస్కరించుకొని ఈ కార్యక్రమం చేయడం జరిగింది. అన్నీ మతముల సారము ఒక్కటే అని చెపుతూ సత్య ధర్మ శాంతి ప్రేమ అహింసలతో జీవితం మెలగాలని తల్లీ తండ్రుల పట్ల గురువుల పట్ల గౌరవంతో మెలగాలని తెలియచేపుతూ ఈ కార్యక్రమం పూర్తి చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో సేవా సంస్థల సభ్యులైన ఎన్ విజయ సాయి, బీ.పాండురంగ, జే.జగన్నాథం, పీ. గిరి, ఎన్ ప్రభాత్, ఎన్. హర్షిత్ పాల్గొన్నారు .

## వైఎస్ జగన్ ను ముఖ్యమంత్రి ని చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.





**కిర్లంపూడి, పెన్ పవర్, నవంబర్ 22:** మళ్లీ ఈ రాష్ట్రానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రతిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. శనివారం అన్నవరం వైస్సార్సీపీ నాయకులు ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జి ముద్రగడ గిరిబాబు ను ఆయన కార్యాలయంలో కలిసి కోటి సంతకాలు సేకరణ లో భాగంగా పట్టణంలో జరిగిన సంతకాలు చేసిన ప్రతులను వైసిపి నాయకులు ముద్రగడ గిరిబాబుకు అందజేశారు.ఈ సందర్బంగా ఆయన అన్నవరం వైసిపి నాయకులను, కార్యకర్తలను అభినంధించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వైస్. జగన్ ను ముఖ్యమంత్రి చెయ్యాల్సిన అవసరం ఉందని,ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచెయ్యాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గం ప్రజలకు మేలు చేసే దిశగా పార్టీ కార్యక్రమలను ఇదే ఉత్సాహంతో చెయ్యాలన్నారు.ఈ కార్యక్రమంలో శంఖవరం మండలం కన్వినర్ నరాల శ్రీనివాస్, పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు సరమర్ల మధుబాబు, వాణిజ్య విభాగం అధ్యక్షులు గణేశుల బాబ్జీ, ఆసిన శ్రీనివాస్, బలువు హరిబాబు, అన్నవరం వార్డు సభ్యులు సింగంపల్లి రాము, యాళ్ల భాస్కర్ రావు, కోమిరిశెట్టి శ్రీనివాస్, గునూరు పోతురాజు, ఎల్ఐసి నాయుడు, రాయి శ్రీనివాస్, కొంతం కోటి, కర్రి రమేష్, దోమాడ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి జయంతి వేడుకలను విజయవంతం చేయండి-ఎంపీడీవో లక్ష్మణరావు

**గంగవరం, పెన్ పవర్, నవంబర్ 22:**ఈనెల 23న నిర్వహించిన శ్రీ సత్య సాయి బాబా జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఎంపీడీవో లక్ష్మణరావు కోరారు. ఈ కార్యక్రమానికి మండలంలోని మండల స్థాయి అధికారులు అందరూ తప్పక హాజరు కావాలన్నారు. అలాగే మండలంలోని ప్రజా ప్రతినిధులు ,మాజీ ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, యువత హాజరు కావాలని కోరారు.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ల అమలుకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాల ధర్నా




**కాకినాడ,, పెన్ పవర్, నవంబర్ 22:**కాకినాడ కలెక్టరేట్ వద్ద కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 21న లేబర్ కోడ్ల అమలును వ్యతిరేకిస్తూ ధర్నా నిర్వహించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల జీవోను ధగ్నం చేశారు.నాయకులు మాట్లాడుతూ, 2015 తర్వాత కార్మిక సమస్యలపై లేబర్ కాన్ఫరెన్స్ నిర్వహించకపోవడం కేంద్ర ప్రభుత్వ వర్గపక్ష వైఖరిని చూపిస్తోందన్నారు. 300 మందిలోపు పనిచేసే పరిశ్రమలు ప్రభుత్వ అనుమతి లేకుండా లాక్‌ఔట్, లేఅఫ్ చేయడానికి అవకాశం ఇవ్వడం కార్మిక హక్కులపై దాడి అని అన్నారు. గిగ్ వర్కర్లు, ప్రభుత్వ స్కీమ్ వర్కర్లను కార్మికుల నిర్వచనం నుండి దూరం చేయడం, ప్రమాదాలకు యజమాని బాధ్యత తొలగించడం వంటి నిబంధనలు కార్మికులను నయా బానిసలుగా మార్చే ప్రయత్నమని వర్గీకరించారు.కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని, లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పారదర్శకత పాలనకే గ్రామసభలు-పిడి నాగమహేశ్వరరావు



**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 22.**గ్రామస్థాయిలో ప్రజలకు పారదర్శక పాలన అందించడమే గ్రామ సభల ముఖ్య ఉద్దేశమని డ్వామా పిడి ఎం. నాగ మహేశ్వరరావు అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామసభను శనివారం నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి .రాజ్ మనోహర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి పిడి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని కోరుకునే వారికి నూతన జాబ్ కార్డులను మంజూరు చేసి వెంటనే పని కల్పించాలని ఏపీఓ లకు సూచించారు. ఇటీవల ఈ కేవైసీ కారణంగా రద్దయినా లేదా తొలగించిన జాబ్ కార్డులను పరిశీలించి అర్హులైన వారికి పునరుద్ధరణ చర్యలు చేపట్టాలనీ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఉన్న ఉపాధి శ్రామికులు ప్రజలు గ్రామ సభలో పాల్గొనవలసినదిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.పీ.ఓ జే. వి. రమణ, పంచాయతీ కార్యదర్శి వి.అనురాధ, ఉపాధి హామీ శ్రామికులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాల్లో భక్తులకు పాలకమండలి గుర్తుండిపోయే సేవలు అందించాలి

* శ్రీ ఉమా కోటిలింగేశ్వర స్వామి దేవాలయ పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవంలో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు ఆకాంక్ష



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ నవంబర్ 22**

గోదావరి పుష్కరాలు వస్తున్న తరుణంలో శ్రీ ఉమా కోటిలింగేశ్వర స్వామి ఆలయం పాలకమండలి

ప్రమాణస్వీకారం చేయడం అదృష్టంగా భావించాలని భక్తులకు భక్తులకు గుర్తుండిపోయేలాగా శాశ్వతమైన సేవలు అందించాలని సిటీ ఎమ్మెల్యే శ్రీనివాసు(వాసు) అన్నారు. శ్రీ ఉమా కోటిలింగేశ్వర స్వామి ఆలయం పాలక మండలి శనివారం ఆలయం ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆదిరెడ్డి శ్రీనివాసు మాట్లాడుతూ, రాష్ట్రంలో మంగళగిరి తర్వాత రాజమహేంద్రవరం సిటీ నియోజవర్గంలోని పూర్తిస్థాయిలో దేవాలయ కమిటీలు నియామకం జరిగిందన్నారు. సుమారు రూ.100 కోట్ల రూపాయల వ్యయంతో నగరంలో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. వచ్చే పుష్కరాల నాటికి నగరాన్ని సుందరంగా పర్యావరణంగా, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. నగరంలో కోయ్యాల రమణను ప్రతిపక్ష వైసిపి పార్టీ నాయకులు రాజకీయంగా ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని వాటి అన్నిటిని తట్టుకొని కూటమి పార్టీల విజయానికి ఆయన ఎంతో కష్టపడ్డారని ఆయన సేవలను ఆదిరెడ్డి గుర్తు చేశారు.

కుటమీ పార్టీల మిత్ర ధర్మాన్ని పాటిస్తూ అన్ని పార్టీల లోని సభ్యులకు దేవాలయ పాలకమండలి కమిటీల్లో స్థానం కల్పిస్తూ గౌరవం ఇస్తున్నామన్నారు. పాలకమండలి చైర్మన్ కొయ్యల రమణ మాట్లాడుతూ, ప్రాచీనమైన , చారిత్రకమైన ఆలయానికి చైర్మన్ గా నియమితులు కావడం తన పూర్వజన్మ సుకృతం అన్నారు . తనకు అప్పగించిన బాధ్యతతో భక్తులకు విశ్వాసం చూరకొనేలాగా సేవలందిస్తానన్నారు. అనంతరం పాలకమండలి చైర్మన్, సభ్యులను పెద్ద ఎత్తున ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, జనసేన నాయకులు అత్తి సత్యనారాయణ, వై శ్రీనివాసు, డైరెక్టర్లు పిల్లి ప్రసాదు, ముంగండ ముంగండ త్రివేణి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లిగూడెం సబ్ డివిజన్‌లో ఐజీ వార్షిక తనిఖీలు





### పోలీసు పనితీరుపై సమగ్ర పరిశీలన – కీలక కేసుల దర్యాప్తుపై సూచనలు

**తాడేపల్లిగూడెం , పెన్ పవర్ నవంబర్ 22:** పశ్చిమ గోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెం సబ్ డివిజనల్ పోలీసు కార్యాలయం మరియు రూరల్ పోలీసు స్టేషన్‌లలో శనివారం ఏలూరు రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ జి.వి.జి. అశోక్ కుమార్, వార్షిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా సందర్శనకు వచ్చిన ఐజీ గారిని ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, మరియు ఇతర ఉన్నతాధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పోలీసు సిబ్బంది గౌరవ వందనం సమర్పించింది.

తనిఖీల్లో భాగంగా ఐజీ గారు వివిధ కేసుల రికార్డులను పరిశీలించి, సబ్ డివిజన్ పరిధిలోని పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతిపై సమీక్ష సాగించారు. సాక్ష్యాల సేకరణ, న్యాయపరమైన విధానాలు, సాంకేతిక అంశాల వినియోగంపై అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు.

విధుల్లో ప్రతిభ చూపిన రూరల్ సర్కిల్ పోలీసు సిబ్బందిని ఐజీ రివార్డులకు ఎంపిక చేయగా, ఇలాంటి గుర్తింపులు పోలీసు సిబ్బందిలో నిబద్ధతను పెంచుతాయని ఆయన అభినందించారు.

**రోడ్డు ప్రమాదాల తగ్గింపులో పురోగతి**

తనిఖీల అనంతరం ఐజీ మీడియాతో మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నియంత్రణలో రేంజ్‌లో గణనీయమైన పురోగతి కనిపిస్తోందని చెప్పారు. గత ఏడాదితో పోలిస్తే ప్రమాదాలు తగ్గాయని తెలిపారు. రాత్రి వేళల్లో హైవే ప్రాంతాల్లో ముమ్మర వాహన తనిఖీలు, టోల్‌గేట్ల వద్ద డ్రంకెన్ డ్రైవింగ్ పరీక్షలు, 'స్టాప్, వాష్ అండ్ గో' కార్యక్రమాలు అమలు చేస్తుండడం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని వెల్లడించారు. ప్రైవేట్ బస్సుల్లో ఎమర్జెన్సీ డోర్లు, లగేజ్ కంపార్ట్‌మెంట్‌ల తనిఖీలను క్రమం తప్పకుండా కొనసాగిస్తున్నట్లు వివరించారు.

**గంజాయి రవాణాపై ఐజీ హెచ్చరిక**

గంజాయి అక్రమ రవాణా, వినియోగంపై ఏలూరు రేంజ్‌లో కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఐజీ స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో మాదక ద్రవ్య కేసుల్లో పాల్గొన్న పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా ఉంచి, అవసరమైతే పీడీ యాక్ట్‌ను కూడా అమలు చేయడంలో వెనుకాడబోమని హెచ్చరించారు. ప్రస్తుతం రేంజ్ పరిధిలో గంజాయి కార్యకలాపాలు పూర్తిగా అదుపులో ఉన్నాయని తెలిపారు.

**మహిళలపై నేరాలకు ప్రత్యేక దృష్టి**

మహిళలు, చిన్నారులపై నేరాల విషయంలో వేగవంతమైన విచారణకు ప్రాధాన్యమిస్తున్నామని ఐజీ గారు తెలిపారు. పాలకొల్లులో వృద్ధ మహిళ హత్య కేసును 8 నెలల్లో పూర్తిచేసి, నిందితులకు జీవిత ఖైదు శిక్ష వచ్చేలా చర్యలు తీసుకోవడం తమ పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం డీఎస్పీ డి. విశ్వనాథ్, రూరల్ సీఐ రవి కుమార్, ఎస్సై జె.వి.ఎన్. ప్రసాద్‌తో పాటు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి తరానికి తెలుగు సాహిత్యంను పరిచయం చేయడంలో కవులు ముఖ్య భూమిక





–ఎమ్మెల్యే సత్యానందరావు..

**అంబాజీపేట, పెన్ పవర్ నవంబర్ 22,** నేటి తరానికి తెలుగు సాహిత్యంను సమాజంలో ఐక్యత, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణలో కవులు, కళాకారులు పాత్ర ఎంతో ఉందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ది అరిగెల బలరామ్మూర్తి సాహితీ కళాపీఠం తృతీయ వార్షికోత్సవం సంబరాలు శనివారం ఘనంగా జరిగాయి. అంబాజీపేట కొర్లపాటి వారిపాలెంలో వేంచేసి ఉన్న శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయ సమీపంలోని సామాజిక భవనంలో కవితా పోటీలలో పాల్గొన్న కవులకు సత్కార సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు మాట్లాడుతూ గత కాలంలో కవులకు, కళాకారులకు ఎంతో ఆదరణ ఉండేదని,నేడు కంప్యూటర్ యుగంలో కాలక్రమేణ ఆదరణ తగ్గిందన్నారు. నేటి తరానికి తెలుగు సాహిత్యంను పరిచయం చేసే కవులు కనుమరుగవుతున్న దశలో స్వతహాగా కవి అయిన అంబాజీపేటకు చెందిన బలరామమూర్తి కవులను, కళాకారులను సమాజానికి పరిచయం చేయాలనే ఆలోచనతో ది అరిగెల బలరామమూర్తి సాహితీ కళాపీఠం ప్రారంభించడం అభినందనీయమన్నారు. అలాగే బలరామమూర్తి పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి,కేకును కోసి ఘనంగా సత్కరించారు.అనంతరం సాహిత్య కళాపీఠం తృతీయ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కవితా పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అలాగే బలరామూర్తికి వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, కవులు, కళాకారులు, ప్రత్యేక ఆహ్వానితులు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. అలాగే జాతీయ ప్రెస్ కౌన్సిల్ కార్యవర్గ సభ్యుడుగా ఇటీవల నియమితులైన కొర్లపాటివారిపాలెంకు చెందిన సీనియర్ పాత్రికేయులు పరసా సుబ్బారావును ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి డి.శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి ఎ.ఉదయ భాస్కర్, శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్, అమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం కమిటీ చైర్మన్ కంచిపల్లి అబ్బులు, గ్రామ సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల కార్పొరేషన్ డైరెక్టర్ అంబటి భూలక్ష్మి, ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్ చిట్టూరి శ్రీనివాస్, కొర్లపాటి ఢిల్లీ,మైపాల తాతాజీ, కొర్లపాటి గోపి, రవణం రాము, గూడాల ఫణి, నాగాబత్తుల సుబ్బారావు, శంకర బాలాజీ, మేడిది శ్రీనివాసరావు, దొమ్మేటి సాయికృష్ణ, నాగవరపు నాగరాజు,సొసైటీ చైర్మన్లు అరిగెల సూరిబాబు, అల్లాడ రవి,సుంకర గణపతిరావు, రంపం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ రాకను పురస్కరించుకుని ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యేలు







**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 22.** ద్వారకాతిరుమల మండలం ఐ ఎస్ జగన్నాథపురం గ్రామ శివారులో ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఈనెల 24వ తేదీనదర్శించుకోనున్నారు. నీ నేపథ్యంలో గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు, పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు, జనసేన గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజులు ఏర్పాట్లను శనివారం పరిశీలించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకోనున్నారు. పలు పనులకు సంబంధించి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు వంటి కార్యక్రమాలు చేపడతారు. అయితే ఆయన పాల్గొనే కార్యక్రమాల్లో ఇటువంటి ఇబ్బందులు ఎదురవకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు సలహాలు అందించారు. వారి వెంట స్థానిక జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షులు దాకారపు నరసింహమూర్తి, సొసైటీ అధ్యక్షులు అక్కిశెట్టి సుధాకర్, అద్దంకి శేఖర్, మహంకాళి, ఐటీ కోఆర్డినేటర్ ఉన్నమట్ల సత్య కిరణ్, నల్లజర్ల మండల జనసేన పార్టీ కార్యదర్శి కొత్తపల్లి హరిబాబు, టిడిపి, బిజెపి నాయకులు, ఆలయ, రెవెన్యూ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఇది ఇలా ఉంటే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా జగన్నాథపురం గ్రామాన్ని జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ సందర్శించారు. పోలీసు అధికారులతో కలిసి అక్కడ భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. పర్యటన మార్గాలు, సభా స్థలం, పార్కింగ్ ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు వంటి వాటిపై చర్చించారు. వాహనాలకు పార్కింగ్ తో పాటు ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఆయన వెంట పోలీసు అధికారులు ఉన్నారు.

# పిలిచి పదవి ఇస్తామన్నా వద్దంటున్నారా




బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

తెలుగుదేశం పార్టీలో సీనియర్ నేతగా ఉన్న దేవినేని ఉమామహేశ్వరరావును రాజ్యసభకు పంపడంపై పార్టీలో చర్చ జరుగుతుంది. మరో ఆరు నెలలో రాజ్యసభ స్థానాలు ఆంధ్రప్రదేశ్ లో ఖాళీ అవుతున్నాయి. ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాలను దక్కించుకుంటే ఆరేళ్ల పాటు పదవికి ఢోకా ఉండదు. అనేక మంది సీనియర్ నేతలు రాజ్యసభ రేసులో ఉన్నారు. అయితే దేవినేని ఉమామహేశ్వరరావుకు పెద్ద వయసు మించిపోలేదు. ఆయనను రాజ్యసభ కు పంపే కంటే ఎమ్మెల్సీ ఇవ్వడం మంచిదన్న అభిప్రాయం కూడా ఆయన అనుచరుల నుంచి వ్యక్తమవుతుంది. కానీ పార్టీ అగ్రనాయకత్వం ఆలోచనలు ఎలా ఉన్నాయన్న దానిపై ఇంకా క్లారిటీ మాత్రం రాలేదు రాజ్యసభ స్థానానికి వెళ్లారంటే ఇక ప్రత్యక్ష్య రాజకీయాలతో పాటు రాష్ట్ర రాజకీయాలకు కూడా దూరమయినట్లే భావించాల్సి ఉంటుంది. ప్రజలతో నేరుగా సంబంధం లేని పోస్టు కావడంతో దానిపై దేవినేని ఉమ లాంటి వ్యక్తులు అంతగా ఆసక్తి చూపరు. దేవినేని ఉమామహేశ్వరరావు రాజకీయమంతా టీడీపీలోనే కొనసాగుతుంది. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1999 లో ఆయన నందిగామ నుంచి రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 2004లోనూ ఆయన నందిగామ నుంచి ఎన్నికయ్యారు. తర్వాత నందిగామ నియోజకవర్గం రిజర్వ్డ్ కావడంతో పార్టీ అధినాయకత్వం సూచన మేరకు మైలవరానికి షిఫ్ట్ అయ్యారు.

2009, 2014 ఎన్నికల్లో దేవినేని ఉమ మైలవరం నుంచి ఎన్నికయ్యారు. 2019 ఎన్నికల్లో మాత్రం తొలిసారి ఓటమి పాలయ్యారు దేవినేని ఉమ వ్యవహారంలో అధినాయకత్వం ఆలోచన ఎలా ఉందన్నది ఎవరికీ అర్థం కావడం లేదు. ఉమ ఇక్కడుంటే మళ్లీ కృష్ణా జిల్లా రాజకీయాల్లో గ్రూపు తగాదాలు ఎక్కువవుతాయన్న వాదనలను కూడా పార్టీ నాయకత్వం పరిగణనలోకి తీసుకునే అవకాశముంది. అదే సమయంలో దేవినేని ఉమను రాజ్యసభకు పంపాలంటే సామాజికవర్గం కూడా కొంత అడ్డంకి గా మారుతుంది. ఈ నేపథ్యంలో దేవినేని ఉమకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చిఇక్కడే కొనసాగిస్తారా? లేక వచ్చే ఎన్నికల్లో నందిగామ జనరల్ నియోజకవర్గం అయితే అక్కడి నుంచి పోటీ చేయవచ్చని సర్ది చెబుతారా? అన్నది ఇంకా తేలలేదు. రాజ్యసభ పదవి మాత్రం తనకు వద్దంటే వద్దని మాత్రం దేవినేని ఉమ చెబుతున్నట్లు తెలిసింది. పదవి ఇస్తామని ఎవరూ చెప్పకపోయినా.. తనకు పిలిచి పదవి రాజ్యసభ ఇస్తామన్నావద్దని చెబుతానని దేవినేని సన్నిహితుల వద్ద వ్యాఖ్యానిస్తున్నారట.

## లోకల్ బాడీస్.. బాయ్ కాట్...

# వైసీపీ వ్యూహం...




బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలబడుతుందా? అసలు నిలబడగలదా? కూటమి దూకుడును తట్టుకోగలదా? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. 2021లో స్థానిక సంస్థల ఎన్నికలు ఎలా జరిగాయో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి స్పష్టంగా తెలుసు. ఒకవైపు వలంటీర్ల ఒత్తిడి, మరోవైపు వ్యవస్థల మద్దతు, కనీసం టిడిపి నేతలకు నామినేషన్ వేసే ఛాన్స్ కూడా ఇవ్వలేదు. జిల్లా పరిషత్తులు ఏకంగా ఏకగ్రీవం అయ్యాయి. ఎంపీటీసీ స్థానాల్లో పోటీ లేకుండా పోయింది. పోలింగ్ బూత్ లకు వెళ్లి మరి ఓట్లు వేసుకున్న చరిత్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీది. అటువంటి పార్టీ ఇప్పుడు ప్రతిపక్షంలోకి మారింది. అధికారపక్షంగా తాము చేసిన వ్యవహారం తెలియంది కాదు. అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దాదాపు పాల్గొనక పోవచ్చు.2019లో గెలిచింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. తరువాత అన్ని రకాల ఎన్నికల్లోనూ ఆపార్టీదే హవా. అంతకుముందు 2006, 2013లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. ప్రత్యర్థులకు అప్పట్లో అవకాశం ఉండేది. 2006లో టిడిపి గణనీయమైన స్థానిక సంస్థలను సొంతం చేసుకుంది. 2013లో సైతం సత్తా చాటింది. కానీ 2021 లో మాత్రం తెలుగుదేశం పార్టీ కనీసం నామినేషన్లు కూడా వేయలేకపోయింది. అంతలా సాగింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హవా. తొలుత సర్పంచ్ ఎన్నికలు జరిగాయి. 80% వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దక్కించుకుంది. భయపెట్టి మరి పంచాయితీలను కైవసం చేసుకున్న సందర్భం వచ్చింది. అదే దూకుడుతో మున్సిపల్ ఎన్నికల్లో కూడా తన ప్రభావం చూపింది. కనీసం రాజకీయ ప్రత్యర్థులు నామినేషన్లు వేయకుండా చేసింది. నగరాలతో పాటు పట్టణాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వశం అయ్యాయి. చివరకు మండల పరిషత్తులతోపాటు జిల్లా పరిషత్తులు సైతం ఏకపక్షంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సొంతం చేసుకుంది. అయితే ఇంతలా చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 2024 ఎన్నికల్లో అతి దారుణంగా ఓడిపోయింది.అయితే పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ కూడా దక్కలేదు. దానికి వైసీపీ చెబుతున్న కారణం అధికార పార్టీ అంతులేని అధికార దుర్వినియోగం. మరి అంతకుముందు వైసీపీ హయాంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల గురించి ప్రస్తావిస్తే మాత్రం.. అదంతా ప్రజాస్వామ్య యుతంగా జరిగినట్లు చెబుతోంది. నువ్వు నేర్పిన విద్య నీరజాక్ష అన్నట్టు.. కచ్చితంగా అప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో తప్పు చేసి ఉంటే.. పులివెందుల ఉప ఎన్నికల్లో సైతం టిడిపి కూటమి ప్రభుత్వం తప్పు చేసినట్టే. అధికార పార్టీ తన ప్రభావం చూపినట్టే. దానిని పసిగడితే మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తుంది. చూడాలి మరి ఏం జరుగుతుందో?

# రగులుతున్న అమరావతి

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666



రాజధాని అమరావతి కోసం భూములు ఇచ్చిన రైతులు ఒక కమిటీగా ఏర్పడి ఈ మధ్యనే గుంటూరులో ఒక సమావేశం నిర్వహించారు. వారి మాటల్లో రాజధాని కోసం భూములు ఇచ్చి అధికారులతో మాటలు పడాల్సిన కర్మ పట్టిందే అన్న బాధ ఎక్కువగా కనిపించింది. చంద్రబాబుపై నమ్మకంతో 29 గ్రామాల ప్రజలు భూములు ఇస్తే తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై ప్రభుత్వం నత్త నడకన పనిచేస్తోంది అనేది వారి ప్రధాన ఆరోపణ. ముఖ్యంగా సిఆర్డిఏ అధికారులు కలవడానికి నానా అగుచాట్లు పడవలసి వస్తుందని అధికారులు ఏమాత్రం విలువ ఇవ్వడం లేదని వారు వాపోతున్నారు. నిజానికి 2019-24 మధ్య కాలంలో అమరావతినిపూర్తిగా పక్కన పెట్టేసిన జగన్ ప్రభుత్వంపై మొట్టమొదట ఉద్యమాలు చేసింది తామే అని దాని ఫలితంగా 2024 ఎన్నికల్లో కూటమి పెద్ద విజయం సాధించింది అనీ అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారులుకారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. అమరావతి రైతులు వినిపిస్తున్న ప్రధాన సమస్యలు ఇవి

1) గ్రామ కంఠం సమస్య-గెజిట్ నోటిఫికేషన్ ఆలస్యం

ప్రధానంగా అమరావతి రైతులు ఎదుర్కొంటున్న సమస్య అసలు రాజధాని బౌండరీస్ ఎక్కడని. ఇంతవరకు అమరావతి గెజిట్ నోటిఫికేషన్ రాకపోవడంతో రాజధాని ఎల్లలపై సందిగ్ధత అలాగే కొనసాగుతుంది. అదిగాక గ్రామ కంఠాల సమస్య అలాగే నిలిచిపోయింది. నిజానికి ప్రభుత్వం, అధికారులు దృష్టి పెడితే పది పదిహేను రోజుల్లో ఈ సమస్యను పరిష్కరించవచ్చు. కానీ కూటమి వచ్చి ఏడాదిన్నర గడిచినా ఇప్పటికి సమస్య అలాగేఉంది.

2) మహిళల్ని, చిన్న రైతులని అవమానిస్తున్నారు

%జ=ణూ% అధికారులు మహిళలు, చిన్నకారు రైతులతో మాట్లాడే విధానం అసలు బాలేదని రాజధాని కోసం భూములు ఇచ్చి ఉద్యమాలు చేసిన తమతో వారి వ్యవహార శైలి ఏమాత్రం బాగుండడం లేదనేది వారి ఆరోపణ.

ముఖ్యమంత్రి చంద్రబాబుపై తమకు వ్యతిరేకత లేదని కానీ కింద ఉన్న నాయకులు అధికారులు తమ సమస్యలు పట్టించుకోవడంలేదని విమర్శిస్తున్నారు.

3) భూములు ఇవ్వని పొలాల్లో ఇచ్చిన వారికి ప్లాట్లు

అమరావతికి 29 గ్రామాల ప్రజలు భూములు ఇవ్వగా ఆయా గ్రామాల్లో ఇంకా కొన్ని పొలాల భూ సమీకరణ జరగాల్సి ఉంది. భూములు ఇచ్చిన రైతులకు ఇంకా రిటర్నబుల్ ఫ్లాట్స్ ఇచ్చే విషయంలో పనులు నత్త నడకన సాగుతున్నాయి. అంతేకాకుండా ఇంకా భూములు ఇవ్వని 1250 ఎకరాల్లో రోడ్లు వేయడం కోసం నోటిఫికేషన్ ఇచ్చారు. దానితో అక్కడ రైతులు కూడా ఆందోళన చేస్తున్నారు. ఈ వ్యవహారం అంతా గజిబిజిగాతయారైంది.

4) ఇప్పటికీ అమరావతి రైతులపై కేసులు అలానే ఉన్నాయి అలానే ఉన్నాయి

2019-24 మధ్య కాలంలో జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు రాజధానుల బిల్లుకు వ్యతిరేకంగా పోరాటం చేసిన అమరావతి రైతుల %జీూజ% నాయకులపై నమోదు చేసిన కేసులు ఇప్పటికే అలాగే ఉన్నాయి. వీలైనంతత్వరగా తొలగించాలని రైతులు ఆందోళన చేస్తున్నారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడిచిపోయినా ఎన్నికల్లో ఇచ్చిన ఆ హామీ అలాగే ఉండిపోయింది.ప్రభుత్వం వచ్చిన కొత్తలో మున్సిపల్ మంత్రినారాయణ కలిసి అమరావతి జేఏసీ 14 సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు. అయితే వాటిలో నెరవేరింది మాత్రం కేవలం ఒక్కటే. అది రైతులు ఇచ్చిన భూములకు ఏడాది పొడవునా ఇచ్చే కౌలు. అలాగే అమరావతిలోఉన్న అసైండ్ భూములకు సంబంధించి ఇచ్చే నష్ట పరిహారంపై ఇప్పట్లో ఏమి తేల్చలేదని స్పష్టత రైతులకు ఇచ్చేసింది ప్రభుత్వం. మిగిలిన 12 సమస్యలపై ప్రభుత్వం గానీ సిఆర్డిఏ అధికారులు కానీ ఏమి తేల్చకుండాఉండడం వల్ల రైతుల నుంచి జేఏసీ నాయకులు పలు విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు వాపోతున్నారు. ఈ నెలాఖరున మరోసారి సమావేశమై తమ తదుపరి కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామనిఅమరావతి రైతుల JAC చెబుతోంది.

# విశాఖలో స్థలాల కోసం అన్వేషణ

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666



'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంతో దూసుకుపోతున్న కూటమి ప్రభుత్వం.. విశాఖలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో రూ. 13.21 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది. ఈ మేరకు వివిధకంపెనీలతో 613 ఎంవోయూలు కుదుర్చుకుంది. అందులో విశాఖ కేంద్రంగా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు రూ. లక్ష కోట్ల విలువగల 99 ఒప్పందాలు ఉన్నాయి. పెట్టుబడులు పెట్టడానికి ముందుకువచ్చినకంపెనీలు.. పరిశ్రమల ఏర్పాటు చేసేందుకు భూములు సిద్ధం చేసి, విద్యుత్, నీటి సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోంది.తమది స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానమంటూదూసుకెళ్తోంది కూటమి ప్రభుత్వం. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఇటీవల విశాఖలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆ మేరకు పెట్టుబడులు రాబట్టడంలో విజయంసాధించింది. ఈ సదస్సులో రూ. 13.21 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. మొత్తం 613 ఎంవోయూలు కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఇందులో విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటు కానున్న సంస్థలకు సంబంధించి 99 ఒప్పందాలు ఉన్నాయి. వీటి ద్వారా రూ. 98,917 కోట్లు పెట్టుబడులు రానున్నాయి. అయితే కేవలం అవగాహన ఒప్పందాలతోనే సరిపెట్టకుండా.. వీలైనంత త్వరగాకార్యరూపం దాల్చేలా చర్యలు ప్రారంభించింది.విశాఖలో ఏర్పాటయ్యే పరిశ్రమలకు సంబంధించి కుదిరిన ఎంవోయూలను అమలు చేసేలా ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఈ మేరకు ఇప్పటికే కార్యాచరణ రూపొందించామని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు (ఏపీఈడీబీ) సూచనల మేరకు.. ఆయా పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూ కేటాయింపులు, విద్యుత్తు కనెక్షన్, నీటిసదుపాయాల కల్పన, ఇతర మౌలిక వసతుల ఏర్పాటుకు తర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ మేరకు గురువారం జరిగిన మీడియా సమావేశంలో కలెక్టర్ వెల్లడించారు.పరిశ్రమల ఏర్పాటు కోసం 500 నుంచి 600ఎకరాల భూములు ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. వీటికి అదనంగా 1200 ఎకరాలను విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ ( వీఎంఆర్‌డీఏ) ద్వారా సమీకరించేందుకుప్రణాళిక చేస్తున్నామని వెల్లడించారు. మరోవైపు, విశాఖ సీఐఐ సదస్సులో కుదిరిన ఒప్పందాల్లో.. అధిక శాతం ఐటీ, టూరిజం, డేటా సెంటర్లకు సంబంధించిన పెట్టుబడులు ఉన్నాయని కలెక్టర్ చెప్పారు. ఇందులో 7 ఐటీ సంస్థలకు ఇప్పటికే భూమి పూజ కార్యక్రమాలు పూర్తి అయినట్లు వెల్లడించారు. కాగా, ఈ మొత్తం పెట్టుబడులు పూర్తి స్థాయిలో కార్యరూపం దాల్చితే.. 2,58,089 మందికి ఉద్యోగాలు లభించే అవకాశం కలుగుతుందనిఆయన చెప్పారు.మరోవైపు, విశాఖ సీఐఐ సదస్సుకు 60 దేశాల నుంచి 4,975 మంది ప్రతినిధులు వచ్చారు. వీరిలో అంతర్జాతీయ ప్రతినిధులు 640 మంది ఉండగా, దేశీయ ప్రతినిధులు 1135 మంది ఉన్నారు. 185మంది దౌత్యవేత్తలతో పాటు ఎంవోయూల భాగస్వాములు 1,575 మంది సదస్సుకు హాజరయ్యారు. రెండ్రోజుల సదస్సులో 41 సెషన్లు నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 24 ద్వైపాక్షిక సమావేశాల్లో, 16 వ్యాపారసమావేశాల్లో పాల్గొన్నారు.

# వన్ టైమ్ ఎంపీగానే గోరంట్ల



బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

మాజీ పార్లమెంటు సభ్యుడు గోరంట్ల మాధవ్ కు ఈసారి కూడా వైసీపీలో టిక్కెట్ దొరకడం కష్టమే. ఆయన అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పార్టీ అధికారంలోకి వస్తే రాజ్యసభ లేదా ఎమ్మెల్సీ వంటినామినేటెడ్ పోస్టు ఇస్తారేమో కానీ ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం మాత్రం ఇక దొరకదన్నది పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. ఆయన వరసగా అనేక వివాదాలలో కూరుకున్నందున, పార్టీకి ఇబ్బందికరంగా మారినందున ఆయనకు ఎక్కడా అసెంబ్లీ, పార్లమెంటు టిక్కెట్ ఇచ్చే అవకాశం లేదని తెలిసింది. గోరంట్ల మాధవ్ కు కూడా ఇటీవల కాలంలో చూచాయగా ఈ విషయాన్ని పార్టీ నాయకత్వం చెప్పినట్లుపెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. పోలీస్ శాఖలో సర్కిల్ ఇన్స్ పెక్టర్ గా, పోలీస్ అధికారుల సంఘం నేతగా ఉండి, ఉద్యోగానికి స్వచ్ఛంద పదవీ విరమణ చేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. జగన్ హిందూపురంలోబీసీలకు టిక్కెట్ ఇవ్వాలనుకుంటున్న జగన్ కు గోరంట్ల మంచి ఛాయిస్ గా కనిపించారు. దీంతో ఆయనకు ఈ ఎన్నికల్లో హిందూపురం పార్లమెంటు టిక్కెట్ దక్కింది. అన్నీ కలిసొచ్చి విజయం సాధించారు. గెలిచినతర్వాత అనేక వివాదాల్లో చిక్కుకున్నారు. పార్లమెంటు సభ్యుడిగా మంచి పేరు తెచ్చుకున్నా వ్యక్తిగత విషయాలతో ఆయన ఇబ్బంది పడ్డారు. పార్టీని కూడా ఇబ్బందుల్లోకి నెట్టారు. సామాజికవర్గం కోటాలో తనకు సీటుదక్కుతుందని ఇన్నాళ్లు భావించిన గోరంట్ల మాధవ్ కు మాత్రం ఇక ఆశ నెరవేరనట్లేనని అనుకోవాలి... వైసీపీకి నమ్మకమైన నేతగా గోరంట్ల మాధవ్ ఉన్నప్పటికీ ఆయన పత్తికొండ, రాప్తాడు నియోజకవర్గాలపై కన్నేశారు.కానీ అక్కడ అప్పటికే వైసీపీకి చెందిన బలమైన నేతలున్న కారణంగా వచ్చే ఎన్నికల్లోనూ ఎక్కడా గోరంట్ల మాధవ్ కు సీటు దక్కే అవకాశాలు లేవు. తమ నియోజకవర్గాల్లో వేలు పెడుతున్నారంటూ అక్కడి నేతలుగోరంట్ల మాధవ్ పై వైసీపీ నాయకత్వానికి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. దీంతో వైసీపీ కి చెందిన ముఖ్య నాయకుడు ద్వారా జగన్ గోరంట్లకు సమాచారం పంపారని, ఆ నియోజకవర్గాల్లో వేలు పెట్టవద్దని సూచించినట్లుతెలిసింది. వైసీపీ అధికారంలోకి వస్తే నామినేట్ పదవి మాత్రం ఖచ్చితంగా దక్కుతుంది. అందుకే గోరంట్ల మాధవ్ ఇటీవల కాలంలో సైలెంట్ గా ఉన్నారు.

# సూర్యకు షాక్.. ముస్తాఖ్ అలీ ట్రోఫీలో ముంబై కెప్టెన్‌గా టీమిండియా ఆల్ రౌండర్





**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ కు బిగ్ షాక్ తగిలింది. దేశవాళీ టీ20 టోర్నీసయ్యద్ ముస్తాఖ్ అలీ ట్రోఫీకి ముంబై కెప్టెన్ గా సూర్యకు స్క్వాడ్ లో ఛాన్స్ ఇచ్చినా కెప్టెన్ గా ఎంపిక చేయలేదు. నవంబర్ 26 నుంచి ప్రారంభం కానున్న ఈ మెగా టోర్నీకి శనివారం (నవంబర్ 22) 17 మంది సభ్యులతో కూడిన ముంబై స్క్వాడ్ ను ప్రకటించారు. ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్ కు కెప్టెన్సీ అప్పగించింది. ఇటీవలే రంజీ ట్రోఫీలో ముంబై కెప్టెన్ గా వ్యవహరించిన ఠాకూర్.. రానున్న ముస్తాఖ్ అలీ ట్రోఫీలోనూ ముంబై జట్టును

**నడిపించనున్నాడు.**

ప్లేయర్ గానే సూర్యను సెలక్ట్ చేయడానికి కారణం లేకపోలేదు. డిసెంబర్ లో సౌతాఫ్రికాతో ఇండియా ఐదు మ్యాచ్ ల టీ20 సిరీస్ ఆడనుంది. ఇండియాను సూర్య కెప్టెన్ కావడంతో సయ్యద్ ముస్తాఖ్ అలీ ట్రోఫీలో కొన్ని మ్యాటిక్ లకు అందుబాటులో ఉండే అవకాశం లేదు. ఈ కారణంగానే సూర్యను కేవలం ప్లేయర్ గానే సెలక్ట్ చేశారు. ఈ టోర్నీలో ముంబై తమ లీగ్ మ్యాచ్‌లను లక్నోలో అటల్ బిహారీ వాజ్‌పేయి ఎకానా క్రికెట్ స్టేడియంలో ఆడనుంది. శార్దూల్ ఠాకూర్ కెప్టెన్సీలోని ముంబై జట్టు డిఫెండింగ్ ఛాంపియన్‌లగా బరిలోకి దిగుతోంది. నవంబర్ 26న లక్నోలో జరిగే టోర్నమెంట్ ప్రారంభ మ్యాచ్‌లో ముంబై జట్టు రైల్వేస్‌తో తలపడుతుంది.

2024%-%25 సీజన్ లో టైటిల్ గెలిచిన ముంబై జట్టు పటిష్టంగా కనిపిస్తోంది. శివమ్ దుబే, అజింక్య రహానే , సర్ఫరాజ్

ఖాన్, ఆయుష్ మాత్రేలతో కూడిన బ్యాటింగ్ లైనప్ దుర్భేద్యంగా కనిపిస్తుంది. ఈ జట్టులో హార్దిక్ తమోర్ తో పాటు వికెట్ కీపర్ గా అంగ్క్రిష్ రఘువంశీ తుషార్ దేశ్ పాండే, తనుష్ కోటియన్ సత్తా చాటడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ సీజన్ రంజీ ట్రోఫీలో ఐదు మ్యాచ్‌ల్లో మూడు సెంచరీలు, ఒక అర్ధ సెంచరీతో 530 పరుగులు చేసిన సిద్ధేష్ లాడ్ కూడా స్క్వాడ్ లో ఉండడం ముంబై బలాన్ని మరింత పెంచుతుంది. ఎలైట్ డివిజన్ నవంబర్ 26 నుండి డిసెంబర్ 18 వరకు జరుగుతుంది. టోర్నీ మొదటి రౌండ్ లక్నో, హైదరాబాద్, అహ్మదాబాద్, కోల్‌కతాలో జరుగుతుంది. నాకౌట్ మ్యాచ్ లు ఇండోర్‌లో జరగనున్నాయి.

**ముస్తాఖ్ అలీ ట్రోఫీ ముంబై జట్టు:**

శార్దూల్ ఠాకూర్ (కెప్టెన్), హార్దిక్ తమోర్ (వికెట్ కీపర్), అంగ్క్రిష్ రఘువంశీ (వికెట్ కీపర్), అజింక్యా రహానే, ఆయుష్ మ్హాత్రే, సూర్యకుమార్ యాదవ్, సర్ఫరాజ్ ఖాన్, సిద్ధేష్ లాడ్, శివమ్ దూబే, సాయిరాజ్ పటేల్, ముషీర్ ఖాన్, సూర్యన్స్ షెగ్డే, అథర్వ అంకోల్కేర్,తనిష్ కొటియన్, షామ్స్ ములని, తుషార్ దేశ్ పాండే, ఇర్ఫాన్ ఉమైర్

# హెడ్ విధ్వంసక సెంచరీ.. 123 ఏళ్ల ప్రపంచ రికార్డు బద్దలు.. రెండు రోజుల్లోనే యాషెస్ టెస్ట్ ఖతం!

## పెర్త్ టెస్టులో ట్రావిస్ హెడ్ విధ్వంసక సెంచరీ

## నాలుగో ఇన్నింగ్స్‌లో వేగవంతమైన శతకంతో 123 ఏళ్ల రికార్డు బద్దలు

## రెండు రోజుల్లోనే ముగిసిన మ్యాచ్.. ఇంగ్లండ్‌పై ఆసీస్ 8 వికెట్ల గెలుపు

## మ్యాచ్‌లో 10 వికెట్లు పడగొట్టి కీలక పాత్ర పోషించిన మిచెల్ స్టార్క్



**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ చరిత్రలో కొన్ని ఇన్నింగ్స్‌లు చిరస్థాయిగా నిలిచిపోతాయి. అలాంటి ఒక అద్భుతమైన, విధ్వంసకరమైన ఇన్నింగ్స్‌తో ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిస్ హెడ్ ప్రపంచ రికార్డు సృష్టించాడు. ప్రతిష్ఠాత్మక యాషెస్ సిరీస్‌లో భాగంగా పెర్త్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టెస్టులో హెడ్ కేవలం 69 బంతుల్లోనే సెంచరీ సాధించి, 123 ఏళ్ల నాటి రికార్డును బద్దలు కొట్టాడు. హెడ్ అద్భుత ప్రదర్శనతో ఆస్ట్రేలియా కేవలం రెండు రోజుల్లోనే విజయం సాధించి, సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఈ మ్యాచ్‌లో రెండో ఇన్నింగ్స్‌లో 205 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియాకు ట్రావిస్ హెడ్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. టీ20 తరహాలో బ్యాటింగ్ చేసిన హెడ్, కేవలం 83 బంతుల్లో 16 ఫోర్లు, 4 సిక్సర్లతో 123 పరుగులు చేశాడు. తొలి బంతి నుంచే ఇంగ్లండ్ బౌలర్లపై ఎదురుదాడికి దిగి 36 బంతుల్లో అర్ధశతకం, 69 బంతుల్లో శతకం పూర్తి చేశాడు. ఈ క్రమంలో టెస్ట్ క్రికెట్ చరిత్రలో నాలుగో ఇన్నింగ్స్‌లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన ఆటగాడిగా ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. ఇప్పటివరకు ఈ రికార్డు ఇంగ్లండ్ బ్యాటర్ గిల్బర్ట్ జెస్సోప్ పేరిట ఉండేది. జెస్సోప్ 1902లో ఆస్ట్రేలియాపై 76 బంతుల్లో సెంచరీ సాధించగా, 123 ఏళ్ల తర్వాత హెడ్ ఆ రికార్డును అధిగమించాడు.ఈ ఇన్నింగ్స్‌తో హెడ్ మరిన్ని ఘనతలు కూడా సాధించాడు. యాషెస్ సిరీస్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీ చేసిన రెండో ఆస్ట్రేలియా ఆటగాడిగా నిలిచాడు. 2006లో ఆడమ్ గిల్‌క్రిస్ట్ 57 బంతుల్లో సెంచరీ చేసి అగ్రస్థానంలో ఉన్నాడు. అలాగే, ఆస్ట్రేలియా గడ్డపై ఓపెనర్‌గా అత్యంత వేగంగా సెంచరీ చేసిన డేవిడ్ వార్నర్ (69 బంతులు, 2012) రికార్డును హెడ్ సమం చేశాడు.ఈ మ్యాచ్ ఆద్యంతం నాటకీయ పరిణామాల మధ్య సాగింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియాపై 40 పరుగుల ఆధిక్యం సాధించిన ఇంగ్లండ్, రెండో ఇన్నింగ్స్‌లో 65/1తో పటిష్టంగా కనిపించింది. కానీ అక్కడి నుంచి ఆ జట్టు పేకమేడలా కూలిపోయింది. మిచెల్ స్టార్క్ నిప్పులు చెరిగే బంతులకు తోడు, ఇంగ్లండ్ బ్యాటర్ల పేలవ షాట్లతో కేవలం 11 ఓవర్ల వ్యవధిలో 39 పరుగులకే 6 వికెట్లు కోల్పోయింది. ముఖ్యంగా ఆరు బంతుల వ్యవధిలో ఓల్లీ పోప్, హ్యారీ బ్రూక్, జో రూట్‌లను ఔట్ చేసి ఆసీస్ మ్యాచ్‌పై పట్టు సాధించింది. దీంతో ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 164 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం 205 పరుగుల విజయలక్ష్యాన్ని ఆసీస్ 28.2 ఓవర్లలో 2 వికెట్లకు ఛేదించింది. మ్యాచ్ మొత్తమ్మీద 10 వికెట్లు పడగొట్టిన మిచెల్ స్టార్క్ ఆసీస్ విజయంలో కీలక పాత్ర పోషించాడు.ఈ మ్యాచ్ కేవలం 847 బంతుల్లోనే ముగియడం విశేషం. యాషెస్ చరిత్రలో అత్యంత తక్కువ బంతుల్లో ముగిసిన మూడో టెస్టుగా ఇది రికార్డులకెక్కింది. ట్రావిస్ హెడ్ అసాధారణ ఇన్నింగ్స్‌తో సిరీస్‌ను ఘనంగా ప్రారంభించిన ఆస్ట్రేలియా, డిసెంబర్ 4న బ్రిస్బేన్‌లో జరిగే డే-నైట్ టెస్టుకు రెట్టించిన ఉత్సాహంతో సిద్ధమవుతోంది.

# కంగనా తరహాలో కీర్తి సురేష్ బిగ్ డ్రీమ్

సాధారణంగా హీరోయిన్ల కెరీర్ గ్రాఫ్ పెళ్లి తర్వాత స్లో అవుతుందని అంటారు. కానీ కీర్తి సురేష్ మాత్రం ఆ సెంటిమెంట్ కి చెక్ పెట్టేసింది. పెళ్లి తర్వాత ఆమె మరింత జోరుగా దూసుకెళ్తోంది. 'రివాల్వర్ రీటా' ప్రమోషన్స్ లో బిజీగా ఉన్న కీర్తి, తన మనసులో ఉన్న ఒక 'బిగ్ డ్రీమ్' గురించి ఓపెన్ అయ్యింది. అది కేవలం నటనకు సంబంధించినది కాదు, సినిమా మేకింగ్ కి సంబంధించిన ఒక పెద్ద కల. ఇప్పుడు ఇదే ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. కీర్తి సురేష్ తన



ఇంటర్వ్యూలో క్యాజువల్ గా చెప్పిన ఒక మాట ఏమిటంటే.. ఆమె సొంతంగా ఒక స్క్రిప్ట్ రాసుకుంటోందట. అవును, కీర్తికి డైరెక్షన్ చేయాలనే ఆసక్తి ఎప్పటి నుంచో ఉందట. కేవలం గ్లామర్ డాల్ గా మిగిలిపోకుండా, ఒక క్రియేటర్ గా తనను తాను ప్రూవ్ చేసుకోవాలని ఆమె బలంగా కోరుకుంటోంది. ఇది నిజమైతే, కంగనా రనౌత్ లాగా కీర్తి కూడా 'లేడీ డైరెక్టర్' గా మెగాఫోన్ పట్టుకునే రోజు ఎంతో దూరంలో లేదు. యాక్టింగ్ చేస్తూనే డైరెక్షన్ చేయడం అనేది కత్తి మీద సాము లాంటిది. అజయ్ దేవగన్, కంగనా లాంటి కొద్దిమంది మాత్రమే ఈ ఫీట్ ని సక్సెస్ ఫుల్ గా చేయగలిగారు. ఇప్పుడు కీర్తి కూడా ఆ లిస్ట్ లో చేరాలని చూస్తోంది. ఇది ఆమెలోని మల్టీ టాలెంటెడ్ యాంగిల్ ని చూపిస్తోంది. 'మహానటి'గా సావిత్రి గారి బయోపిక్ లో నటించి మెప్పించిన కీర్తి, ఇప్పుడు నిజ జీవితంలో కూడా సావిత్రి గారిలా డైరెక్షన్ వైపు అడుగులు వేస్తుండటం యాదృచ్ఛికమే అయినా ఆసక్తికరంగా ఉంది. ఇక పర్సనల్ లైఫ్ గురించి మాట్లాడుతూ, తన భర్త సినిమాలకు దూరంగా ఉంటారని క్లారిటీ ఇచ్చింది. "ఆయన సినిమాల జోలికే రారు, నాతో నటించే ప్రసక్తే లేదు" అని నవ్వేసింది. ఇది చూస్తుంటే కీర్తి తన ప్రొఫెషనల్ లైఫ్ ని, పర్సనల్ లైఫ్ ని ఎంత బ్యాలెన్స్ గా మైంటైన్ చేస్తుందో అర్థమవుతోంది. భర్త సపోర్ట్ ఉన్నా, తన కెరీర్ ని తన సొంత కాళ్ల మీదే నిలబెట్టుకోవాలనే తపన ఆమెలో కనిపిస్తోంది. మరోవైపు మహిళల భద్రత గురించి కీర్తి చేసిన వ్యాఖ్యలు ఆలోచింపజేసేలా ఉన్నాయి. తనకి, సమంతకి సంబంధించిన ఒక డీప్ ఫేక్ వీడియో క్లిప్ చూసి తాను ఎంతలా భయపడ్డానో చెప్పుకొచ్చింది. టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ, సెలబ్రిటీలకే కాదు సామాన్య మహిళలకు కూడా రక్షణ కరువవుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. విదేశాల్లో ఉన్నంత కఠిన చట్టాలు ఇక్కడ కూడా రావాలని ఆమె కోరుకుంది.



**టీల్ చీర మరియు వెల్వెట్ బ్లౌజ్‌లో ఆర్తి చికరా మెరిసిపోయింది**



**మాళవిక మోహనన్: ప్రతి ఫ్రేమ్‌లో చక్కదనం**

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com